1
నవతెలంగాణ
వరంగల్-ములుగు
శనివారం ఆగస్టు 17, 2024 www.navatelangana.com

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా 4కె రన్

18న జరిగే కార్యక్రమంలో యువత పాల్గొనాలి

పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ నెల 18న నిర్వహిస్తున్న 4కె పరుగులో యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఈ పరుగుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో హైద్రాబాద్ తరువాత అతిపెద్ద నగరం వరంగల్‌లో పారిశ్రామిక అభివృద్ధితోపాటు, వివిధ వ్యాపార కేంద్రాల ఏర్పాటు, వీటితోపాటు అతిత్వరితకాలంలో వరంగల్ ట్రై సిటీ ఎడ్యుకేషన్ హబ్‌గా మారడంతో ట్రైసిటీ పరిధిలో పాఠశాలల చదువు మొదలుకొని వైద్య, ఇంజనీరింగ్ లాంటి ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల కోసం యువత వారి సొంత ఊర్లను వదిలి వరంగల్‌కు చేరుకుంటున్నారని పేర్కొన్నారు. ఇక్కడకు చేరిన యువత, విద్యార్థులు కొంతమంది వ్యక్తుల స్వార్థం వల్ల మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు. దీంతో మత్తు పదార్థాలకు దూరం చేసి వారిలో భవిష్యత్తు చిగురించడం కోసం మత్తు పదార్థాలపై యువత, విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం వరంగల్ పోలీసు కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీ ఉదయం 7గంటలకు వరంగల్ పోలీసు పరేడ్ గ్రౌండ్ నుండి 4కె పరుగును ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పరుగులో యువత పాల్గొని అందరిలో స్ఫూర్తిని నింపాలని కోరారు. మొదటగా వచ్చిన ముగ్గురికి రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేల చొప్పున నగదు పురస్కారాలను అందచేయడం జరుగుతుందన్నారు. ఈ పరుగులో జాతీయస్థాయి క్రీడాకారులతో పాటు తెలంగాణకు చెందిన ప్రముఖులు, కళాకారులు పాల్గొంటారని తెలిపారు.

గిరిజన సంస్కృతికి ప్రతీకగా తీజ్ వేడుకలు

నవతెలంగాణ-నెక్కొండ



గిరిజన తండాల్లో తీజ్ వేడుకలు గిరిజన సాంస్కృతికి అద్దం పడుతాయని, ప్రతీకగా నిలుస్తాయని గొట్లకొండ మాజీ సర్పంచ్ కున్సోత్ తులసి వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ బానోత్ దేవేందర్ అన్నారు. మండ లంలోని గోట్లకొండలో తొమ్మిది రోజులు యువతులు ఎంతో పవిత్రంగా పూజలు చేసి కొలిచిన తీజ్ బతుకమ్మ వేడుకలను శుక్రవారం నిర్వహించి నిమజ్జనం చేశారు. మహిళలు, యువతులు డిజె సౌండ్స్‌కు నత్యాలతో, ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బానోత్ దేవేందర్, గుగులోత్ లాలు, ఈర్య, విజయ్, కళ్యాణ్, బిచ్చు, రమేష్, బుజ్జి, సునీత, వినోద, సుభద్ర పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఇల్లు దగ్ధం

సుమారు రూ.3లక్షల ఆస్తినష్టం

ప్రమాదంలో కాలిబూడిదైన స్టడీ సర్టిఫికెట్లు

భూమికి సంబంధించిన విలువైన పత్రాలు

ఇంట్లోని సామాగ్రి, నగదు డబ్బులు బుగ్గిపాలు

బాధితులను ఆదుకోవాలని గ్రామస్తుల వేడుకోలు

నవతెలంగాణ-పరకాల

మండలంలోని కామారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొల్గూరి కుమారస్వామికి చెందిన ఇల్లు విద్యుద్ఘాతంతో శుక్రవారం దగ్ధమైంది. బాధితులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..



కుమారస్వామి-రాధ దంపతులు కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నారు. శుక్రవారం కుమార స్వామి రోజువారి కూలీ పనులకు వెళ్లగా రాధ ఇంటి సమీపంలోని వారి ఇంటికి పని నిమిత్తం వెళ్లింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో ఇంటికి మంటలు అంటుకుని ఇళ్లంతా కాలి బూడిదైంది. గ్రామ యువకులు, కారోబార్ సీపతి కిరణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది కొగిల శ్రీకాంత్ వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కు సమాచారం అందించారు. వెంటనే పరకాల అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక శకటం వచ్చి మంటలు ఆర్పేసింది. గ్రామ కార్యదర్శి ప్రవీణ్ రెవెన్యూ శాఖకు సమాచారం ఇవ్వడంతో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. ఈ ప్రమాదంలో కుమారస్వామి కొడుకు చదువు సంబంధించిన సర్టిఫికెట్లన్నీ కాలిబూడిదయ్యాయి. వీటితో పాటు భూమికి సంబంధించిన విలువైన పత్రాలు, నగదు డబ్బులు, ఇంట్లో సామాగ్రి, బట్టలు అగ్నికి ఆహుతి అయ్యాయి. దీంతో బాధితులు నిరాశ్రయులయ్యారు. ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం, ఎమ్మెల్యే వెంటనే ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పేద వారికి అండగా ఆర్య వైశ్య సంఘం

మాజీ మేయర్ గుండా ప్రకాష్‌రావు

నవతెలంగాణ వరంగల్

పేదవారికి అండగా ఆర్యవైశ్య సంఘం ఉంటున్నదని మాజీ మేయర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాష్‌రావు అన్నారు. వరంగల్



చౌరస్తా పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యా లయంలో శుక్ర వారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ద్వారా అంతిమ సంస్కారం ఆరోగ్య ప్రాప్తిరస్తు, కుటుంబ భద్రత పథకం ద్వారా ముగ్గురికి పట్టణ ఆర్యవైశ్య సంఘం తరపున దాదాపు లక్ష రూపాయలు అందజేశామని, ఇందులో కుటుంబ భద్రత పథకం ద్వారా మేకటి సదానందం కుటుంబానికి రూ.50వేలు అందజేశామని తెలిపారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ద్వారా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని, పేద వారిని ఆదుకోవడానికి సంఘం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనూపునూరి వీరన్న, మాదాపూర్ రాజేశ్వరరావు, గుండా ముక్తేశ్వర్, కల్వ నాగరాజు, ఐతా ప్రసాద్, చందుపట్ల మార్కండేయ, గుండా మల్లికార్జున్, శివప్రసాద్, అజయ్ కుమార్, లావ ణ్య, శ్రీలత, రమాదేవి, మంజుల పాల్గొన్నారు.

ప్యారిస్ దేశంలో టెక్నికల్ అఫీషియల్‌గా ఎంపికైన పీడీ కొమ్ము రాజేందర్

నవతెలంగాణ-నర్సంపేట

ప్యారిస్ దేశంలో టెక్నికల్ ఆఫీషియల్‌గా కొమ్ము రాజేందర్ ఎంపిక కావడం అబభినంధనీయమని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీ.గోపాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని షటిల్ ప్లేయర్ ప్లే గ్రౌండ్ ప్రాంగణంలో



నర్సంపేట డివిజన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పి.గోపాల్ ఆధ్వర్యంలో వ్యా యామ ఉపాధ్యాయులు కొమ్ము రాజేందర్ ను పూలదండ శాలువా మెమోంటో మిఠా యిలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో కార్యదర్శి సిద్దోజు లక్ష్మణచారి మాట్లాడుతూ ఈ నెల ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 5వరకు ప్యారిస్ నగరంలో నిర్వహించనున్న పారా ఒలంపిక్స్ 2024 కు టెక్నికల్ ఆఫీషియల్ షటిల్ ప్లేయర్ తొలిసారిగా రాజేందర్ ఎంపిక కావడం గర్వకారణమన్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన నెక్కొండ స్థిరనివాసి కేసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడావ్యాయామ ఉపాధ్యాయులు కొమ్ము రాజేందర్ అంచలంచలుగా ఎదుగుతూ అంతర్జాతీయ ఒలంపిక్స్‌కు ఎదగడం సంతోషంగా ఉందన్నారు. సన్మాన గ్రహీత కొమ్ము రాజేందర్ మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాడ్మింటన్ క్రీడకు అత్యంత ప్రాధాన్యత ఉందనీ, అనేకమంది తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు సైనా నెహ్వాల్, సింధు,శ్రీకాంత్, సాత్విక్, సాయిరాజ్, సిక్కిరెడ్డి లాంటి క్రీడాకారులు ప్రపంచ వేదికల పైన తమ సత్తా చాటుతున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ఈ ప్రాంత క్రీడాకారులు ఎదగాలని ఆకాంక్షించారు. పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం సహకరిస్తుందని, సీఎం క్రీడాకారులను ప్రోత్స హించడానికి క్రీడా పాలసీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిద్దోజు లక్ష్మణ చారి, కోశాధికారి ఎం శ్రీనివాస్, జాతీయ క్రీడాకారుడు హర్షియా, సునీల్, రాజు,బిట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ రామరాజు సీనియర్ క్రీడాకారులు ఆడెపు సదానందం, సుదర్శన్ రెడ్డి, తిరుపతి, సుశాంత్, తేజ, షఫీ, అహ్మ ద్,మోహన్, రాకేష్ ప్రశాంత్, రంజిత్, నితీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జలగలంచ వలస ఆదివాసిగూడెంను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని జలగలంచ గుత్తికోయగూడాన్ని శుక్రవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ సందర్శించారు. రెండ్రోజుల క్రితం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జలగలంచ గుత్తికోయ ఆదివాసులకు తాగు నీరు, కరెంటు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన కలెక్టర్ దివాకర టీఎస్ గూడాన్ని సందర్శించి, ఆదివాసి గిరిజనులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగడానికి మిషన్ భగీరథ నీళ్ల సౌకర్యం ఏర్పాటు చేస్తామని, కరెంటు సౌకర్యం ఏర్పాటు



చేస్తామని గుత్తికాయ ఆదివాసీలకు హామీ ఇచ్చారు. అక్కడ ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న 'బడి'ని సందర్శించి మాట్లాడారు. అంగన్వాడీ టీచర్‌ను, లబ్ధిదారులను పిలిచి అన్ని రకాల సరుకులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీ నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రత్నం రాజేందర్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్, పల్లపు రాజు, ఆదివాసి గిరిజనులు రాము, రమేష్, హుంగయ్య, సోమయ్య పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి

ఎంజీఎం, ఎంఎస్ఎస్‌వై ఆసుపత్రుల్లో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-వరంగల్

ఎంజీఎం ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఎంజీఎంకు అనుబంధంగా కొనసాగుతున్న కాక తీయ మెడికల్ కళాశాల ప్రాంగణంలో గల పీఎం ఎస్ఎస్ వై ఆసుపత్రులను కలెక్టర్ తనిఖీ చేసి రోగు లకు అందిస్తున్న సేవలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను కలెక్టర్ కలియతిరిగి ఓపి సేవలు, ఆన్‌లైన్ రిజిస్ట్రే షన్‌లను పరిశీలించారు. ఓపిలో అందుతున్న సేవలను పరిశీలించి అందిస్తున్న వైద్యం గురించి నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీలో ఔషధాల పంపిణీ రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రతి ఔషధం ఈ ఔషధీ ప్రకారం ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కుక్కకాటుకు నర్సు తీసుకెళుతున్న అంటిరాబిస్ మందుల గడువు తేదీలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం వైరల్ జ్వరాలు ఆసుపత్రిలో



ఎంత మంది వ్యాధి గ్రస్తుల వివరాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వివిధ రకాల వైద్య సేవల వివరాలను అడిగి తెలుసు కున్నారు. డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతర పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ కావాల్సిన న మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జ్వర (ఫీవర్) సంబంధిత కేసులు ఏ సెగ్మెంట్‌లో ఎక్కువగా నమోద య్యాయో విశ్లేషించుకుంటూ బ్లడ్ బ్యాంకు(రక్త నిధి)లో ఎంత మేరకు రక్తం అందు బాటలో ఉందో రక్త పరీక్షలు ఎలా జరుగుతున్నాయి, ఎక్కడైతే వ్యాధుల నిర్ధారణ జరిగిన ప్రాంతాలు ఉన్నాయో, ఏయే ప్రాంతాల నుండి కేసులు వస్తు న్నాయో గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికంగా పిఎంఎస్ఎస్‌వై, ఎంజీఎం హాస్పిటల్‌లో కొనసాగుతున్నందున వరంగల్ జిల్లా అడ్మినిస్ట్రేషన్ పరిధిలో ఉన్నందున పరిశీలించడం జరిగిందని, కార్డియాలజీ, న్యూ రాలజీ, మూత్రపిండాలకు సంబంధించిన చికిత్స (డయాలసిస్) అందించడానికి 14 బెడ్ ల తో ఏర్పాటు చేసే విభాగం తుది దశలో ఉందని, త్వరలో పూర్తి చేసి అందిబాటులోకి తీసుకురా వాలని అన్నారు.

కొన్ని ముఖ్యమైన పరికరాలు అందు బాటులో లేవని తమ దష్టికి వచ్చిందని, వాటిని టిజీఎమ్ఐడిసి ద్వారా తెప్పించి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్యారసిటమాల్ క్లోరో ఫిన్ డెంగ్యూ వ్యాధి ప్లేట్ లేట్స్ కు సంబంధించిన మందులు తగిన మోతాదులోనే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అసంక్రమిత వ్యాధులైన బిపి గుండె సంబంధిత వ్యాధుల కు సంబంధించి మందులు వెంటనే టిజీఎమ్ఐడిసి నుండి తెప్పించే ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చిలుక మురళి, ఆర్ఎంఓలు మురళి, రోషన్, తహసీల్దార్ మహ్మద్ తదితరులు ఇక్బాల్ పాల్గొన్నారు.

గీత కార్మికులకు సేఫ్టీ మోకులు అందించాలి

కేజీ టీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పులి నర్సయ్యగౌడ్

కాటాపూర్, గంగారం పురవీధుల గుండా బైక్ ర్యాలీ

నవతెలంగాణ-తాడ్వాయి

గీత కార్మికులు తాడిచెట్టు ఎక్కేటప్పుడు ప్రమా దవశాత్తు కింద పడిపోకుండా రక్షణగా ఉండటానికి సేఫ్టీ మోకులు, తాడిచెట్టు ఎక్కే గీతా కార్మికులకు అందరికీ అందించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కాటాపూర్ గంగారం గ్రామాలలో వీధుల వెంట బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ



వయసుతో సంబంధం లేకుండా వత్తి చేసుకునే కార్మికులకు సేఫ్టీ మోకు లు అందించాలని తెలిపారు. గీత కార్మికులకు ఇచ్చే వద్ధాప్య పింఛను కూడా రూ.2000 నుండి 4000 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఐదు ఎకరాల స్థలం కొనిచ్చి అందులో తాటి, ఈత మొక్కలు నాటేలా ఏర్పాటు చేయాలన్నారు. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రత్యేక గుర్తింపు కల్పించాలన్నారు. బైకులు అందించాలన్నారు. ఎన్నికల సమయంలో గీతా కార్మికులకు ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీతా కార్మిక సంఘం సీనియర్ నాయకులు బెల్లంకొండ రోశయ్య, మాజీ సర్పంచ్ పులి పెద్ద నరసయ్య గౌడ్, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మల సమ్మయ్య గౌడ్, గీత కార్మికులు గండు సదయ్య, రంగు లాలయ్య, బెల్లంకొండ నరేష్, రంగు సత్యనారాయణ, పాలకుర్తి బాబు, పులి రాజు, పులి రవి, ఉప సర్పంచ్ పాలకుర్తి మధు గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, పానుగంటి గణేష్, పాలకుర్తి రవి, గడ్డం మొగిలి, గండు మల్లయ్య, వడ్లకొండ వెంకన్న, రాజు, లింగాల వెంకన్న, నర్సయ్య, శంకర్, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ-ములుగు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని.. వాటి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధి కారులకు సూచించారు. శుక్రవారం వెంకటాపురం మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పేషెంట్లకు అందే వైద్య సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. డ్యూటీ మెడికల్ ఆఫీసర్లతో మాట్లాడారు. జ్వరాల బారిన పడి చికిత్స పొందుతున్న పేషెంట్లను, వారికి అందే వైద్య సదుపాయాలు, కే షీట్లు పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని



ఆదేశించారు. డెంగీ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దష్టి కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియ జేయా లన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వ హించాలని, అన్ని ఇండ్లు, సంస్థల్లో కార్యక్రమాన్ని చేపట్టి, నిల్వ ఉన్న నీటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం నూగురు గ్రామంను సందర్శించి ఇంటింటి పరిసరాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విష జ్వరాలు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.

గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, మురికి నీటి గుంతలు, నిర్మూలన, డ్రైనేజీ పూడిక లు చెత్తా చెదారం తదితర అంశాలపై ఆయా గహస్థులకు అవగాహన కల్పించి, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల బారిన పడకుండా మురికి నీటి గుంటలను నిర్మూ లించేందుకు, చెత్తాచెదారాన్ని ఎప్పటిక ప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాల యంలో అధికారులతో సమావేశం నిర్వ హించి రికార్డులను పరిశీలించారు. మండలంలో వివిధ అంశాలు, భూములు రేషన్ కార్డులు, నిత్య వసర వస్తువులు, భూములు, ఇతర ప్రజా పాలన అంశాలపై తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ మహేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య, మెడికల్ ఆఫీసర్లు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోచమ్మ మైదాన్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎర్ర బెల్లి స్వర్ణ మాట్లాడుతూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పట్ల మహిళలను కించపరుస్తూ బస్‌ల్లో బ్రేక్ డాన్స్‌లు, రికార్డింగ్ డాన్స్‌లు చేయండి అంటూ అత్యంత ఆవహేళనగా మాట్లాడటంం సరైంది కాదన్నారు. మహిళల పట్ల అవమానకరంగా మాట్లాడడం అత్యంత బాధాకర మన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్, కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాజీ కార్పొరేటర్లు లక్ష్మణ్, సంపత్, రవి, వరుణ్, పరమేష్, రాజు, ఆదాం, చంద్రమౌళి పాల్గొన్నారు.



పర్వతగిరి : మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పట్ల మహిళలను కించపరుస్తూ బస్సుల్లో బ్రేక్ డాన్సులు, రికార్డింగ్ డాన్స్‌లు చేయండి అంటూ చేసిన అవహేళనను ఖండిస్తూ పర్వతగిరి అంబేద్కర్ సెంటర్‌లో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువర్ణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఏఎంసి మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, నాయకులు సుధాకర్,మాసాని భిక్షపతి తాళ్ల రమేష్, మహిళలు సుల్తానా, యా, స్వప్న, రజియా తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల కేటీఆర్ అభ్యంతకరంగా మాట్లాడి నందుకు వెంటనే తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ వర్ధన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు కర్ర మాలతిరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ధర్నా చేసి కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు.కార్యక్రమంలో మహిళా మండల నాయకురాలు తీగల సునీతగౌడ్, దేవేంద్ర యాదవ్, వర్ధన్నపేట టౌన్ ప్రసిడెంట్ మేస సురేష్, కౌన్సిలర్ సమ్మెట్ట సుధీర్‌గౌడ్, జిల్లా నాయకులు రవీందర్, మాజీ టౌన్ ప్రసిడెంట్ సిదిరాల కుమారస్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ మలేరియా పట్ల జాగ్రత్తగా ఉండాలి

నెక్కొండ ఆరోగ్య కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శు క్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్, మెడికల్, వార్డు, పరిసరాలను తిరిగి పరిశీలించి వైద్య సేవలపై వైద్యులు, సిబ్బంది, రోగులతో మాట్లాడారు. గ్రామాల్లో వర్షాకాలం సీజన్లో డెంగ్యూ, మలేరియా, విష జ్వరాల పట్ల



ప్రజలు జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలతో నివారించుకోవాలన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రబలుతున్న విష జ్వరాల పట్ల వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపుల ద్వారా చేపడుతున్న చర్యలు ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు, మందుల పంపిణీ, నిలువలపై తనిఖీ చేసి నివేదిక అందజేయాలంటూ ప్రభుత్వ ఆదేశాలు ఉన్నట్లు చెప్పారు. వైద్య సేవలు , విష జ్వరాలపై ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తన్వీర్‌ను అడిగి తెలు సుకున్నారు. ఆరోగ్య కేంద్రం తనిఖీలో గుర్తించిన అంశాలను ప్రభుత్వానికి నివేదిస్తామని, లోపాలను సరిచూసుకొవాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తామన్నారు. హర్షణ కలెక్టర్ తనిఖీలు తాసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో దయాకర్ ఉన్నారు.

ఆచార, సంప్రదాయాలు కాపాడుకోవాలి

నూతనంగా నిర్మించిన మెరమ్మాయాడిగుడిని ప్రారంభించిన మంత్రి సీతక్క

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని రామచంద్రపూర్, ముద్దునూరు తండా గ్రామాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.



రామ చంద్రపూర్ గ్రా మంలో ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి 3కిలో మీటర్లతో చేపట్టిన గ్రావెల్ రోడ్డు పనులను, ఆంజనేయ స్వామి గుడి కాంపౌండ్ వాల్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ముద్దునూరు తండాలో నూతనంగా నిర్మించిన మేరామ్మ యాడి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. గుడి చుట్టూ ప్రహరీ గోడకు నిధులతో పాటు గ్రామస్తులకు కోరిక మేరకు తాగు నీటి ఇబ్బందులు పడుతున్నా ప్రజల కోసం ఒక బోరు వేసేందుకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం తండా ప్రజలతో కలిసి నత్యం చేసి అందర్నీ అనందింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్, మండల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపితే చర్యలు

యూ టర్నుల దగ్గరుండి మాత్రమే తిరిగి వెళ్లాలి

ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ఎస్సై వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-ములుగు

ములుగు టౌన్‌లో ట్రాఫిక్ సమస్యల గురించి ములుగు ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వరరావు శుక్రవారం అవగాఅవగాహన కల్పించి యాక్సిడెంట్ లను



నివారించాలని సూ చించారు. ఈ సంద ర్భంగా ములుగు-బండారుపల్లి జంక్షన్ వద్ద హన్మకొండ వైపు నుండి గాని, బండా రుపల్లి వైపు నుండి గాని వచ్చే వాహనదారులు ములుగు ప్రభుత్వ ధవాఖానాకు వెళ్లుటకు గాని, పత్తిపల్లి-దేవగిరిపట్నం రోడ్డు వైపు కు వెళ్లుటకు గాని బండారుపల్లి జంక్షన్ వద్ద రాంగ్ రూట్ లో వెళ్లవద్దని వారు కొంచెం ముందుకు వెళ్లి డివైడర్ వద్ద (పాత తెలంగాణ తల్లి విగ్రహం) వద్ద యు టర్న్ తీసుకొని రావాల్సిందిగా తెలియజేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అలాగే పత్తిపల్లి-దేవగిరిపట్నం-జగ్గన్నపేట ల వైపు నుండి వచ్చు వాహనదారులు ఏవరైనా ములుగు టౌన్ లోపలికి బస్ స్టాండ్ ఏరియాకు వెళ్లేందుకు ప్రభుత్వదవాఖాన దగ్గర రైట్ టర్న్ తీసుకొని రాంగ్ రూట్‌లో రావద్దని, వారు లెఫ్ట్ టర్న్ తీసుకొని బండారు పల్లి జంక్షన్ వద్ద యు టర్న్ తీసుకొని వెళ్లాలని సూచిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చెరుపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చెరుపల్లి పల్లె దావాఖాన(హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్)



ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో చెరుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ, బెస్తగూడెం కాలనీలో శుక్రవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కాలనీలలో డ్రై డే, ఫ్రైడేపై అవగాహన కలిగించారు. అనంతరం కాలనీ వాసులులకు వర్షా కాలంలో సంభవించే సీజ నల్ వ్యాధుల పట్ల అప్ర మత్తంగా ఉండాలని ఎప్పటి కప్పుడు తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 50మందినీ పరీక్షించి ఇద్దరూ జ్వర పీడితులను గుర్తించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తరుణ్ వెల్లడించాడు. బిపి, షుగర్, ఇతరత్రా దీర్ఘకాలిక వ్యాదుల బారిన పడ్డ వారిని గుర్తించేందుకు రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపాడు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మమత, ఆశా కార్యకర్త విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించాలి

సీపీఐ(ఎం) పస్రా గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు

నవతెలంగాణ-గోవిందరావుపేట



పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీల పనుల డబ్బులను వెంటనే చెల్లించాలని పసర సీపీఐ (ఎం) గ్రామ కార్యదర్శి కడారి నాగ రాజు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండ లంలోని పస్రా గ్రామంలో నాగరాజు మాట్లాడుతూ గ్రామం లోని ప్రజలు ఉపాధి హామీ పనులు చేసి మూడు నెలలు గడుస్తున్నా ఇంత వరకు ప్రజల అకౌంట్లకు డబ్బులు జమ కాలేదు. మండు టెండలో ప్రజలు కష్టం చేసిన రూపాయలు తమ వ్యవ సాయ అవస రాలకు ఉపయోగ పడతా యని అనుకుంటే ఇంత వరకు డబ్బులు పడలేదని కూలీలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికా రులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఉపాధి హామీ డబ్బులను కూలీల అకౌంట్లో జమ చేయాలని కోరారు. లేనియెడల ఉపాధి కూలీ లను ఏకం చేసి మండల కేంద్రంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోమ మల్లారెడ్డి, అంబాల మురళి, పల్లపు రాజు, జిట్టబోయిన రమేష్, క్యాతం సూర్యనారాయణ, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, కారం రజిత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం ఆగస్టు 17, 2024
www.navatelangana.com

బీసీల వాటా పోరాటంలో ముందుండాలి



నవతెలంగాణ-నయీంనగర్

సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం బీసీల వాటా సాధన పోరాటంలో బీసీ న్యాయవాదులు ముందుండాలని ఐఎల్‌పిఎ రాష్ట్ర నాయకులు పొన్నం దేవరాజ్ గౌడ్ అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్‌లో హన్మకొండ బార్ ప్రధానకార్యదర్శి లడే రమేష్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో పొన్నం దేవరాజ్‌గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు దాటినా 60 శాతం పైగా జనాభా కలిగిన బీసీ ప్రజలకు ఇంకా న్యాయం జరగడంలేదన్నారు. బీసీ హక్కుల సాధన ఉద్యమంలో బీసీ న్యాయవాదులను భాగస్వాములను చేయడం కోసం ఈ నెల 25న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి బీసీ న్యాయవాదుల సదస్సును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐఎల్‌పిఎ రాష్ట్ర నాయకులు మాధవకృష్ణ, సాయిని నరేందర్, నరహరి, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, హనుమకొండ జాయింట్ సెక్రటరీ జంగా స్వప్న, రమాదేవి, గునిగంటి శ్రీనివాస్, పులి సత్యనారాయణ, దయాల సుధాకర్, యుగేందర్, జలజ, బాసాని ఉమాదేవి, గుర్రాల వినోద్ కుమార్, అనిల్ యాదవ్, పాము శరత్, కూనూరు రంజిత్ గౌడ్, రాజేష్, రాజన్‌బాబు, రాజ్‌కుమార్, సాగర్‌గౌడ్, సుందర్‌రామ్, జిలకర శ్రీనివాస్, భిక్షపతి, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్జిత్ నగర్ సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ (ఎం)



నవతెలంగాణ-సుబేదారి

సూర్జిత్ నగర్ స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీపీఐ (ఎం) జిల్లా నాయకులు, సూర్జిత్ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు కారు ఉపేందర్ అన్నారు. శుక్రవారం 31 డివిజన్ సూర్జిత్ నగర్ లో రోడ్డు డ్రైనేజీ ,కమ్యూనిటీ హాల్ నిర్మాణం గురించి 31వ డివిజన్ కార్పొరేటర్ మామిళ్ల రాజు కు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగాఉపేందర్ మాట్లాడుతూ న్యూ శాయం పేట 31 డివిజన్ సూర్జిత్ నగర్ కాలనీలోని అభివృద్ధి పనుల కోసం గత 20 ఏళ్లుగా అనేకసార్లు మున్సిపల్ అధికారులచుట్టూ తిరిగి అనేక వినతి పత్రాలు అందించామన్నారు. కాలనీ అపరిశుభ్రంగా వర్షాకాలం వస్తే రోడ్లన్నీ బురదమాయంగా తయారై 500 కుటుంబాల ప్రజలు ఇబ్బం దులు పడుతు న్నారన్నారు. గతంలో మా కాలనీ అభివృద్ధి కోసం గత మేయర్ మా కాలనీ సందర్శించి రూ.82 లక్షల మంజూరు చేసి మూడేళ్ళ గడుస్తున్నప్పటికీ సం బంధిత శాఖల అధికారులు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో కాలనీ మొత్తం అస్తవ్యస్తంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ సూర్జిత్ నగర్ సమస్యలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి సమస్యలు వారం రోజుల్లో పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. సూర్జిత్ నగర్ కాలనీ అభివద్ధి కొరకు నిధులను మంజూరు చేయించి కాలనీ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి మౌళి, డి ప్రభాకర్, ఇ వనమాల కే. రమేష్ ,అర్ మయూరి, కే యాకయ్య, శ్రీనివాస్, గేదెల ఆదినారాయణ, కేతమ్మ ,లక్ష్మణ్ , సంజీవ ,వక్కల రఘు తదితరులు పాల్గొన్నారు.

ఏవోను సన్మానించిన రైతులు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల వ్యవసాయ అధికారి మం డల రాజ్‌కుమార్ ఉత్తమ అధికారి అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం గోపాల్‌పూర్‌లో సాగుమిత్ర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ గోపాల్పూర్ రైతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు చిదు రాల రాజమౌళి, శ్యాంసుందర్‌రావు, సిద్దారి నర్సింగారావు, గడ్డం లక్ష్మీనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి, సీఈఓ నవీన్ పాలకవర్గ సభ్యులు, రవి ప్రసాద్, సాంబమూర్తి, శ్రీనివాస్‌రావు, ఉపేందర్‌రావు, గోపాలపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న జయంతి ఘనంగా నిర్వహించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఆగస్టు 18న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ రాష్ట్ర ఉత్సవ కమిటీ కన్వీనర్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 18న రవీంద్రభారతిలో అధికారికంగా చేపట్టుతున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్‌రెడ్డి , బీసీ సంక్షేమ శాఖమాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌లు హాజరవుతున్నారన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి గౌడ, బీసీ ఎస్సీ,ఎస్టీ నాయకులు పెద్దఎత్తున తరలి రావాలని వడ్లకొండ వేణుగోపాల్ పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతి గురుకుల పాఠశాల ప్రాంగణంలో మంగపేట ఎంజెపి విద్యార్థులు పరిమితికి మించి ఉండడం వల్ల విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు దళిత సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వమైన విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్, నాయకులు మారపల్లి విజయ్ కుమార్, మారపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారంలో కూరపాటి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ శాసనమండలి గవర్నర్ కోటాలో ఎంపికైన ప్రొఫెసర్ కోదండరాంను సామాజిక ఆర్థిక వేత్త, ప్రొఫెసర్ కూర పాటి వెంకటనారాయణ ప్రమాణ స్వీకారం ఉత్సవంలో పాల్గొని వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ గత పా లకులు కోదండరాం లాంటి తెలంగాణ ఉద్యమ నాయకులను అణిచివేయడం, అవమానించగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీని చేయడం అభినందనీయం హర్షించదగిన విషయమన్నారు. ప్రభుత్వ పాలనలో అభివృద్ధి కార్యక్రమాల్లో తెలంగాణ ఉద్యమ నాయకులను, ఉ ద్యమమేధావుల సలహాలు సూచనలు తీసుకోవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

పోటీతత్వాన్ని పెంపొందించేందుకే పురస్కారాలు

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులలో చదువుపై పోటీ తత్వాన్ని పెంపొందించడానికి నగదు పురస్కారాలు అందిస్తున్నట్లు మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి అన్నారు. మండలంలోని కొప్పులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం కృపా సంస్థ ద్వారా నగదు పురస్కారాలను అందించి సన్మానించారు. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో పోతుల వరుణ్ సాయి 985 మార్కులు, ఇంటర్ ఫస్టియర్ లో దేవులపల్లి అమూల్య, పదవ తరగతిలో కంచం స్రవంతి 9.8 జీపిఏ సాధించారు. ఈ కార్యక్రమంలో సామల మధుసూదన్, గుర్రం రవీందర్, కట్ల మోహన్ రెడ్డి, కృపా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో, శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలో రెండవ శ్రావణ శుక్రవారంను పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, ఆరూట్ల కృష్ణమాచార్యులు నిర్వహించారు. గణపతి పూజ, శ్రీమహాలక్ష్మీ దేవిఅష్టోత్తరాలు, కలశారాధన ప్రత్యేక పూజలను నిర్వహించారు. వరలక్ష్మి పూజ విశిష్టతను తెలియజేశారు. పూజ అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి, మహిళలు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై గోదరి రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం బస్టాండ్ కూడలి వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేవారు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. తాగి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు, శిక్షతోపాటు రూ.25 వేల జరిమానా ఉంటుందన్నారు. ఇటీవల మైనర్ పిల్లలు బైక్‌పై ముగ్గురు వెళుతూ ప్రమాదాల బారిన పడి చనిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులకు శోకం తప్ప మరేమీ ఉండదని ఆవేదనవ్యక్తం చేశారు. పిల్లలపై ఎంత ప్రేమ ఉన్న వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. ఈ వాహనాల తనిఖీల్లో పోలీస్ సిబ్బంది కృష్ణమోహన్, భాస్కర్ రెడ్డి, వలీ తదితరులు ఉన్నారు.

40 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవన నిర్మాణాలు

- గురుకులాలను పటిష్టం చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- మొదటిరోజే పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ
- విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి జిల్లాలోని గాంధీనగర్ వద్ద 150 ఎకరాలను గత పాలకులు 99 ఏళ్లకు లీజుకు తీసుకోగా అధికారులతో చెప్పి వెనక్కి తీసుకున్నామని ఆ స్థలంలోని 40ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవనాల నిర్మాణాలకు వారంరోజుల్లో జీవో తీసుకొని వస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుఅన్నారు. మండల కేంద్రంలోని ఎస్‌వీకేకే ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు కమిటీ కో-ఆర్డినేటర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఓం బ్రహ్మం అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎం జె బి పి, ట్రైబల్‌వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన 800 పిల్లలను చేర్పించినట్లు తెలిపారు. ఇదే పాఠశాలలో చదువుకున్న ఎందరో విద్యార్థులు ఇంజనీర్లు, డాక్టర్లు, ఐఏఎస్, ఐఎఫ్ఎస్‌గా స్థిరపడ్డారని గుర్తుచేశారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నాడని, మండల, జిల్లా పరిషత్ నిధులను గురుకులాలకు మళ్లిస్తూ పటిష్టం చేయడమే ఏకైకలక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. జూన్ 12 ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారాలు అందించినట్లు గుర్తు చేశారు. వేసవి సెలవుల్లో అమ్మఆదర్శ కమిటీ సభ్యులతో రూ.1లక్ష నుండిరూ.15 లక్షల వరకు నిధులతో పాఠశాలల అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. తనకు రూ.10 కోట్ల నిధులు వస్తే, రూ.4.70 కోట్ల నిధులను గురుకులాలకు, పాఠశాలలకు కేటాయించినట్లు తెలిపారు. జెన్‌కో సీఎండితో మాట్లాడి పాఠశాలల్లో కంప్యూటర్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతానన్నారు. శాయంపేట మండలానికి 108కోసం రూ. 30 లక్షల నిధులను 6 నెలల క్రితం కేటాయించినా అధికారులు కొనలేని పరిస్థితిలో ఉన్నారని మండిపడ్డారు. విదేశాలలో స్థిరపడినవారు పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

పాఠశాల అభివద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, భూపాలపల్లి నియోజకవర్గంలోని 125 గ్రామ పంచాయతీలలో 15 గురుకుల పాఠశాలలు ఉన్నాయని, గ్రంథాలయం కోసం గ్రంథాలయ చైర్మన్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే, తన వంతు సహకారం చేస్తానని, ఆరునెలల్లో భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల సావనీర్‌ను విడుదల చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సెల్‌ఫోన్ ద్వారా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే జిఎస్ఆర్‌ను శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రియాజ్, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, గురుకులాల సెక్రటరీ సైదులు, ఆర్‌సిఓ మనోహర్‌రెడ్డి, తహశీల్దార్ సుభాషిని, పూర్వఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నేరస్తులను కఠినంగా శిక్షించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కోల్ కతా ఆర్ జి కార్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ లో సీనియర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ స్టూడెంట్ ను అమానుషంగా అత్యాచారం, హత్య చేసి పొట్టనబెట్టుకున్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ 36 గంటలపాటు నిర్విరామంగా డ్యూటీ చేసి విశ్రాంతి కోసం వెళ్ళిన ఆమెపై హత్యాచారం చేసి చంపేసారు. సామూహిక అత్యాచారం, కరమైన హత్యగా పోస్ట్ మార్టం రిపోర్టులో వెల్లడైనా ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించకుండా చోద్యం చూస్తుంది. పై దుర్ఘటన దురాగతానికి గురైన ఒక్క వైద్యార్థినిదే కాదు. నేడు దేశం అంతటా పిజి స్టూడెంట్స్, మెడికల్ స్టూడెంట్స్, జూనియర్ డాలర్లు అనుభవిస్తున్న దుర్మర్గ పరిస్థితులను తెలియజేస్తుంది. పెద్ద పెద్ద హాస్పిటల్లలో కూడా డాక్టర్లకు అవసరమైన విశ్రాతి గదులు ఉండటం లేదు. పేషంట్లకు తగినట్లుగా డాక్టర్లను, ప్యారామెడికల్ సిబ్బందిని ప్రభుత్వం నియమించదు. దీని వలన జూనియర్ డాక్టర్లు 24 గంటలు, 36 గంటలపాటు అధిక పనిగంటలు పనిచేయాల్సి వస్తుంది. ప్రభుత్వం మహిళా డాక్టర్లు, మహిళా ఉద్యోగుల రక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలేవీ తీసుకోడం లేదు. హాస్పిటల్ నిర్వహనకు సంబంధించి వివిధ విభాగాలతో పాటుగా సెక్యూరిటీ విభాగం కూడా ప్రయివేటు వ్యవస్థ చేతిలోనే ఉంది. కార్పొరేట్ శక్తులకు ఊడిగంచేస్తూ, కార్పరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వం వైద్య వ్యవస్థ పట్ల దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంది. పై అంశాలన్నీ ప్రభుత్వ హాస్పిటల్లలో అభద్రతా పరిస్థితులకు, డాక్టర్ల పట్ల దాడులకు కారణంగా ఉన్నాయి. కాబట్టి ఘటనలు జరిగినప్పుడు మాత్రమే కాకుండా మహిళలపై అనునిత్యం జరుగుతున్న వేదింపులు, హింస, లైంగిక దాడులు, హత్యలకు కారణం అవుతున్న నేర వ్యవస్థను అరికట్టడానికి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలి. మహిళా డాలర్లకు రక్షణ కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం మహిళా డాక్టర్‌ల రక్షణ కోసం చట్టం చేయాలి. ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలి.

ప్రభుత్వ భూములను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-దామెర

ప్రభుత్వ భూములను ఆస్తులను పరిశీలించి ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడేలా కృషి చేస్తానని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దామెర మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలకుల నిర్లక్ష్యం వలన కొన్ని ప్రభుత్వ ఆస్తులు భూములు అన్యాకాంతం, విధ్వంసానికి గురయ్యాయని వాటిని తిరిగి ఉపయోగించుకునేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వాలు మండలాలను ఏర్పాటు చేశాయి కానీ పక్కా భవనాలను నిర్మించలేకపోయాయని ఆయనవాపోయారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా భవనాల నిర్మాణాలకు ప్రభుత్వ భూములను గుర్తించి నూతన కార్యాల యాల నిర్మాణాలకు అనుగుణంగా అధికారులు నివేదికలు తయారు చేయాలని ఆయన అన్నారు. మండలంలోని లాదెళ్ల గ్రామ సమీపంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను తిరిగి వాడుకలోకి తీసుకురావాలని అవసరమున్న ప్రభుత్వ కార్యాలయాలను అక్కడ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులు విద్యం చేయకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ఆయన అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

దామెరలోని పీహెచ్‌సీ సెంటర్ ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఈ సందర్భంగా సందర్శించారు. ఆ సమయంలో ఏఒక్క డాక్టర్ కూడా డ్యూటీలో లేకపోవడంతో నివ్వరపోయారు. వెంటనే డాక్టర్ నీ ఫోన్లో సంప్రదిం చి ఇకముందు ఇలాంటి సంఘటనలు పునావతం కాకూడదని ఆయన అన్నారు. ఉదయం 9:30 కల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఆర్ఐ సంపత్ ,ఎస్సై కొంక అశోక్, పార్టీ మండల అధ్యక్షుడు మన్యం ప్రకాష్ రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, సది రం పోశయ్య, దామెర శంకర్, బిల్లా రమణారెడ్డి, బిక్షపతి, నాయకులు, పాల్గొన్నారు.

కేయూ రిజిస్ట్రార్‌పై విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు స్టాలిన్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నియమ నిబంధనలను ఉల్లంఘించి నియమకమైన కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మల్లారెడ్డిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు స్టాలిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేయూలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారని మల్లారెడ్డి పై ఆరోపణలు, ఫిర్యాదులు రావడంతో విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని అయితే ఆ విచారణ పారదర్శకంగా జరగాలంటే రిజిస్ట్రార్ మల్లారెడ్డి పదవి నుండి వైదొలగి కార్యాలయాన్ని వదిలితేగాని పారదర్శకత ఉండదన్నారు. అలాగే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపితేనే రిజిస్ట్రార్ నియామకంపై స్పష్టమైన సమాధానం దొరికే అవకాశం ఉందన్నారు. అంతేగాని తానే తనపై రిపోర్టు ప్రభుత్వానికి అందించడం హాస్యాస్పదమన్నారు.

విచారణల పేరుతో వాయిదా వేయకుండా తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో అత్యంతపారదర్శకంగా విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

కేయూ సైన్స్ విభాగాల డీన్‌గా హనుమంత్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ సైన్సు విభాగాల డీన్‌గా రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య గుగులోత్ హనుమంత్‌ను వైస్ ఛాన్సలర్ ఇంచార్జ్ కరుణ వాకాటి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య పి.మలారెడ్డి ఉత్తర్వులు జారీచేసారు. ఆచార్య హనుమంత్ ప్రస్తుతం అకాడమిక్ ఆడిట్ డీన్ గా ఉన్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య హనుమంత్‌ను అభినందించారు.

చికిత్సలో ప్రైవేట్ ఆసుపత్రులు బాధ్యతగా వ్యవహరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

సీజనల్ వ్యాధుల చికిత్సలో ప్రైవేట్ ఆస్పత్రులు బాధ్యతగా వ్యవహరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశానుసారం సీజనల్ వ్యాధులపై జరిగిన జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు జ్వరాలతో వచ్చిన వారికి రాపిడ్ కిట్ ద్వారా డెంగ్యూపాజిటివ్ వచ్చినట్లయితే దానిని నిర్ధారణ చేసుకోవడానికి ఎంజీఎం లేదా టి- డయాగ్నస్టిక్ హబ్ లలో ఎలీషా పరీక్షకు పంపించాలని అన్నారు.ఒకవేళ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎలీసా పరీక్ష అందుబాటులో ఉన్నట్లయితే అక్కడే పరీక్షించి వివరాలను తెలియజేయాలన్నారు. పేషెంట్స్ డెంగ్యూపాజిటివ్ అనగానే భయానికి లోను అవకుండా వారికి తగిన ధైర్యాన్ని కల్పించాలని సూచించారు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షల చార్జీలు, బెడ్ చార్జీలు, మందుల ఖరీదు ఎంత అవుతుందనేది ఆసుపత్రుల్లో చేరే ముందే పేషెంట్స్‌కు తెలియజేయాలని, అలాగే చట్ట ప్రకారం అన్ని చార్జీలు వివరాలను అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే వారిని ఆసుపత్రిలో చేర్చుకోవాలని, ఆసుపత్రిలో చేరటం భారంగా పరిగణించకూడదని అన్నారు.

డెంగ్యూ, మలేరియా ఇతర వ్యాధుల వివరాలను ప్రతిరోజు నిర్ణీత ప్రొఫార్మాలో తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రైవేట్ ఆసుపత్రులకు ఉందన్నారు. పాజిటివ్ కేసుల వివరాలను అన్నింటిని పూర్తి చిరునామాతో తెలియజేస్తే పంచాయతీ, మున్సిపల్ ,ఆరోగ్య శాఖ వారు ఆ ప్రాంతాల్లో తగిన చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్లేట్లెట్స్ మార్గదర్శకాల ప్రకారం పేషెంట్స్ కు అందించాలని అన్నారు. ఆసుపత్రులలో అందిస్తున్న సేవలపై ఫిర్యాదులు అందినట్లయితే జిల్లా రాపిడ్ రెస్పాన్స్ టీం వాటిపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులలో గుర్తింపు పొందిన చికిత్సలను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని, ఇవి పూర్తిగా ఎలాంటి నగదు చెల్లింపులు లేనటువంటివని పేషంట్ల కు ఇబ్బంది కలిగించొద్దని, వారు డిశ్చార్జ్ అయ్యేంతవరకు ఎలాంటి అదనపు చెల్లింపులు వసూలు చేయవద్దని ప్రైవేట్ ఆసుపత్రులను కోరారు.

ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ లలితాదేవి,అదనపు డిఎంహెచ్వో మదన్ మోహన్‌రావు, ఐఎంఎ ప్రైవేటు ఆసుపత్రి నుండి డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ బింగి శ్రీనివాస్, పరకాల ఆసుపత్రి సూపరింటెండెంట్ గౌతమ్ చౌహన్, తదితర అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ శాశ్వత భవనానికి కృషి చేస్తా

- గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి.రియాజ్



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేటలోని పాత పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రాఘవేంద్ర స్వచ్ఛంద సంస్థ నుండి రూ.50 లక్షల నిధులతో శాశ్వత గ్రంథాలయ భవనాన్ని నిర్మాణం చేస్తానని గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి. రియాజ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. యువకులకు సివిల్స్, పోలీసు, బ్యాంకింగ్ ఉద్యోగ అవకాశాల కోసం స్టడీ మెటీరియల్ బుక్స్ అందుబాటులో ఉన్నాయా అని అక్కడే ఉన్న అటెండర్ రాజును అడిగి తెలుసుకున్నారు. స్టడీ మెటీరియల్ బుక్స్ పైనుండి రావడం లేదని తెలపడంతో, జిల్లా అధికారులతో మాట్లాడి బుక్స్ పంపిస్తానని అన్నారు. గ్రంథాలయం పురాతనంగా ఉండడం, వసతులు సరిగా లేవని పాత పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో శాశ్వత భవనం నిర్మించాలని మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ గ్రంథాలయ చైర్మన్ రియాజ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన చైర్మన్ రాఘవేంద్ర స్వచ్ఛంద సంస్థతో మాట్లాడి రూ.50 లక్షల నిధులు, ఎమ్మెల్యే నిధులతో కలిసి శాశ్వత భవనం నిర్మాణానికి కృషి చేస్తానని, గ్రామపంచాయతీ నుండి భవనానికి ఎస్టిమేషన్ చేయించాలని సూచించారు. గ్రంథాలయాభివద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ కందకట్ల రవి పాల్గొన్నారు.

కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలి : ఎర్రబెల్లి స్వర్ణ





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేటీఆర్ మహిళలకు బహిరంగంగా వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బంక సరళ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎర్రబెల్లి స్వర్ణ హాజరై మాట్లాడుతూ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న కేటీఆర్ వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అహంకార పూరిత మాటలతోనే అధికారానికి దూరమయ్యారని మళ్లీ ఇలాంటి వాక్యాలు చేస్తే ఆయన పార్టీని తెలంగాణలో మహిళలు బొంద పెడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బట్టి శ్రీనివాస్, బంక సంపత్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ మహిళలను కించప రిచే విధంగా మాట్లాడిన మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో కాంగ్రెస్ మండల శా ఖ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ మహిళలపై చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు పథకం ఎంతో ప్రయోజకరంగా ఉండగా, మహిళల నుండి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను ఓర్వలేక కేటీఆర్ మహిళలపై సంస్కారం లేకుండా మాట్లాడినందుకు రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల నాయకులు వైనాల కుమారస్వామి, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి రవీందర్, రఘుపతి రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, డిటి రెడ్డి, రవిపాల్, రాజు, కట్టయ్య, శంకర్, శ్రీను, చిరంజీవి, జగన్ పాల్గొన్నారు.

తనిష్క్‌లో బ్యాంగిల్ మేళా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ట్రైసిటీ ల్లో అత్యాధునిక బంగారు వజ్రాభరణ స్టోర్ టాటా వారి ఉత్పాదన తనిష్కనందు మహిళలకు అత్యంత ఇష్టమైన అద్భుతమైన శ్రేణితో బ్యాంగిల్ మేళా ఈనెల 14 నుండి 22 వరకు నక్కలగుట్ట రోడ్ నందున్న తనిష్క్ స్టోర్ నందు ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు ఫ్రాంచైశీ మేనేజింగ్ పార్టనర్ పులుమాటి యశోద నారాయణరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ త్రినగరిలో మొట్టమొదటి సారిగా అతి పెద్ద కలెక్షన్‌తో అన్ని రకాల గాజుల శ్రేణితో గాజుల మేళాను కస్టమర్ల కోసం ఏర్పాటు చేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా పాత బంగారం మార్పిడి ఎక్స్ఛేంజ్‌పై 100శాతం విలువను పొందవచ్చన్నారు. బంగారు ఆభరణాల మేకింగ్ పై 20శాతం వరకు అప్ టు తగ్గింపు కలదనిఅదే విధంగా డైమండ్ వజ్రాభారణాల ఆభరణాల విలువపై 20శాతం వరకు ఆఫర్ ఉందన్నారు.

అత్యంత నాణ్యమైన బంగారు వజ్రభరణాల అమ్మకందారుగా తనిష్క్ ప్రపంచ ప్రఖ్యాత జ్యువల్లర్ గా ప్రజల అభిమానం చూరగొన్న స్టోర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నక్కలగుట్ట రోడ్ నందు ఏర్పాటు చేయబడిన మల్టీ స్టోరీడ్ స్టోర్ విజిట్ తప్పక చేయగలరని ఆశ్చర్యకరమైన అత్యంత ఆనంద దాయకమైన షాపింగ్ అనుభవంతోపాటు అచ్చెరువొందే కలెక్షన్ వినియోగదారులకు అందుబాటులో ఉన్నట్టు వారు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

జయశంకర్ భూపాలపల్లి

శనివారం ఆగస్టు 17, 2024 www.navatelangana.com



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఓబీసీ సమన్వయకర్తగా దామోదర్ నియామకం

నవతెలంగాణ- రేగొండ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఓబీసీ సమన్వయకర్తగా మండలంలోని బాగిర్తిపేట గ్రామానికి చెందిన తాళ్లపల్లి దామోదర్ గౌడ్ నియమితులైనట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అనంతరం దామోదర్ గౌడ్ మాట్లాడుతూ కష్టపడి పార్టీ కోసం పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నిరూపించుకున్నారన్నారు. ఎన్నో సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీలో నాకు ఈ స్థానం దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకుగాను రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జాతీయ ఓబీసీ అధ్యక్షుడు అజిత్ సింగ్‌యాదవ్ కు, రాష్ట్ర ఓబిసి అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు సంపత్ రావు, కిష్టయ్య మండల నాయకులకు, గ్రామ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ సాంస్కృతిక సారథి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కళాకారుల ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఉద్యోగుల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఓనపాకల కుమార్, ఉపాధ్యక్షులుగా మైస ఎర్రన్న (శంకరయ్య), ప్రధాన కార్యదర్శిగా మాంకాల యాకూబ్, కోశాధికారిగా ఎండి. ఖలీల్ పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కమ్మల ప్రవీణ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా ఆత్మకూరి మహేందర్, ముఖ్యసలహాదారులుగా బీర్రు మహేందర్, కందగట్ల విజయకుమార్, కార్యవర్గసభ్యులుగా సోదారి సురేందర్, చిలుముల మధుబాబు, చీకట్ల శంకర్, జాడి సుమలత, గడ్డం రజిత, పులి రాధిక , కాస స్వాతి, కొండపర్తి స్వప్న , కంచర్ల శ్యామల, శగ్గం శిరీష, ఏనుగుతల మౌనిక, బండారి అనిత, గడ్డం నాగమణి, గౌరవ అధ్యక్షులుగా దుప్పటి రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విగ్రహ దాతలకు ఘన సన్మానం




నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు పెద్దకుంటపల్లిలో నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రతిష్ఠించేందుకు పెద్దకుంటపల్లికి చెందిన బానోతు మోహన-మోతీలాల్ దంపతులు అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ఇవ్వడానికి ముందుకువచ్చారు. ఈసందర్భంగా ఆలయంలో మోహన-మోతీలాల్ దంపతులు శుక్రవారం అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోహన-మోతీలాల్ దంపతులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలో తమ వంతు సహాయంగా దేవుని అనుగ్రహంతో అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని అందజేస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు డింగిరి లక్ష్మీనరసింహస్వామి, పెద్ద కుంటపల్లి ప్రజలు మోహన- మోతీలాల్ దంపతులను ఘనంగా సన్మానించారు. నవగ్రహాల దాతలుగా పెద్దకుంటపల్లికి చెందిన గుగులోత్ సాత్విక రాజునాయక్, కుమారుడు అద్విక్రమ్‌నాయక్ లు ముందుకు వచ్చారని విగ్రహ దాతలు మోహన-మోతిలాల్ దంపతులు తెలిపారు.

సూరారం అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ ఎన్నిక

అధ్యక్షుడిగా భూపెల్లి రవితేజ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా భూపెల్లి రవితేజ, ఉపాధ్యక్షులుగా దుర్గం ఇసాక్, ప్రధాన కార్యదర్శి గా మంద పల్లి వెంకటస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహాదేవపూర్ అంబేద్కర్‌సంఘం మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్ తెలిపారు మహాదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామంలోని శుక్రవారం గ్రామ ప్రధాన కూడలిలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వినయ్ కుమార్ ఆదేశానుసారంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ లింగాల రామయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని, బోధించు- సమీకరించు పోరాడు అనే నినాదం కొనసాగించా లన్నారు. ఈ కార్యక్రమం లో సూరారం మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మా రెడ్డి, కొయ్యల మల్లయ్య పోట్ల పోశం, మండల ప్రధాన కార్యదర్శి, మెటం వెంకటేశ్వర్లు, మేరుగు నరసింహ స్వామి, మహాదేవ్‌పూర్ ఎస్సీ మండల ఇంచార్జి తూడిచెర్ల దుర్గయ్య మాదిగ, జిల్లేల నాగరాజు, పొట్లపల్లి రవికుమార్, తాలరి రవికుమార్, మల్లారపు రమేష్‌లు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

తెలంగాణా రాష్ట్రంలోని నిరుద్యోగ బీసీ విద్యావంతులైన నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి. టి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. పదవతరగతి, ఐటీఐ, డిప్లమా, ఒకేషనల్ కోర్సు చేసిన నిరుద్యోగ యువతకు హైదరాబాద్‌లోని ఎల్బీ హోప్ టెక్నికల్ స్కిల్ అకాడమి ద్వారా వంద నాన్ రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు తొంబై రోజుల పాటు నిర్వహించే ఈశిక్షణా కాలంలో రూ.నాలుగు వేల స్టైఫండ్ ను అందిస్తారని, రిఫ్రిజిరేటర్, వాషింగ్‌మిషన్, డిష్‌వాషర్, ఎయిర్ కండీషనర్ రిపేర్, ఎల్‌టివి. ఓఎల్ఇడి. మానిటర్, మైక్రో వైవ్ ఓవర్, వాటర్ ప్యూరిఫైర్, బేసిక్ హెచ్‌ఏ రిపేర్లలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 20వ తేదీలోగా www.tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 040-24071178లో సంప్రదించాలని తెలిపారు.

కాళేశ్వరం ముక్తీశ్వరస్వామిని దర్శించుకున్న జడ్జీ

కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి నారాయణబాబు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని శుక్రవారం దర్శించుకున్నారు. వారిని ప్రధాన రాజగోపురం ముందు నుండి అర్చక స్వాములు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారికి అభిషేకం, అమ్మవారి ఆలయంలో దర్శనం చేయించారు. అనంతరం ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ వారికి స్వామివారి శేష వస్త్రాలు అందజేశారు. వేద పండితులు, అర్చక స్వాములు జడ్జి దంపతులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాళేశ్వరం ఎస్సై చక్రపాణి, మహాముత్తారం ఎస్సై మహేందర్, మహదేవ్‌పూర్ ఎస్సై పవన్‌కుమార్‌లు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి..



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.18.99 కోట్లతో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం పట్టణవాసుల దాహార్తి తీర్చేందుకు అమృత్ పథకం 2.0 ద్వారా రూ.18.99 కోట్లతో ఓహెచ్ఎస్ఆర్ వాటర్‌ట్యాంకుల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ముందుగా మంజూరు నగర్ లోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 1200 కేఎల్ సామర్థ్యంతో నూతనంగా నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం బీసీ కాలనీ గ్రీన్ ల్యాండ్ ఏరియాలో 800 కేఎల్ కెపాజిటీతో నూతనంగా నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం కారల్ మార్క్స్ కాలనీలో 1100 కేఎల్ కెపాసిటీతో నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ రోజురోజుకు భూపాలపల్లి పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో, భవిష్యత్తులో పట్టణ వాసులకు తాగునీటి కష్టాలను తీర్చేందుకు అమృత్ పథకం 2.0 కింద రూ.18.99 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ఈయొక్క నిధులతో భూపాలపల్లి పట్టణంలో మూడు చోట్ల నూతన ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల నిర్మాణంతోపాటు, పైపులైన్ల నిర్మాణం, ఇతర పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్.వెంకటరాణి సిద్దు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, సజ్జనపు స్వామి, చల్ల రేణుక, కురిమిల్ల రజిత శ్రీనివాస్, మేకల రజిత మల్లేష్, కన్నం యుగేందర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 20న పాండవుల గుట్టకు రానున్న మంత్రులు

కలెక్టర్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ- రేగొండ.



ఈనెల 20వ తేదీన రాష్ట్ర మంత్రులు జూపలి కృష్ణారావు, కొండా సురేఖ, ఇతర ముఖ్యనేతలు భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు లోని పాండవుల గుట్టకు రానున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే పాండవులగుట్ట వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గుట్ట కింద నుండి గుట్టపైకి మెట్ల మార్గంలో కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి నడుచుకుంటూ వెళ్లారు. గుట్ట పైన ఉన్న పాండవుల గుహ, కుంతీ గుహ, మేకల బండ, మింగీస బండ, కోట కట్టలు, పురాతన గుహ, శిలా తోరణాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ ఈనెల 20న రాష్ట్ర పర్యటక శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ఇతర ముఖ్య నేతలు హాజరు కానున్నారని ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మేడిగడ్డ పర్యటనకు రోడ్డు మార్గంలో వచ్చిన సందర్భంలో పాండవుల గుట్ట ప్రాంతాలను బస్సులోంచి చూపించి, ఆ గుట్టలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆమేరకు పాండవుల గుట్ట ను అభివృద్ధి చేసేందుకు పర్యాటక మంత్రి ఈగుట్టలకు రానున్నారని, అవసరమైన నిధులు కేటాయించాలని కోరనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పాండవుల గుట్ట పైనుండి బుగులోని శ్రీ వేంకటేశ్వరస్వామి గుట్టకు నేరుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రావులపల్లి, తిరుమలగిరి, జగ్గయ్యపేట, వెంకటేశ్వర్లపల్లి, కొత్తపల్లి(బి), జూబ్లీనగర్ గ్రామాల నుండి పాండవులగుట్టకు వచ్చే అన్ని రోడ్లను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎస్పీ సంపత్ కుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సరేష్, తహసిల్దార్ శ్వేతారావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య ఎస్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, పీఏసీఎస్ చైర్మన్ విజన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, ప్రజాప్రతినిధులు, ఉమేష్ గౌడ్ పున్నం రవి, కొలెపాక సాంబయ్య, మేకల భిక్షపతి, మైస భిక్షపతి, శంకర్, షబ్బీర్ విజేందర్, రమేష్ రవీందర్ బ్రహ్మం, వెంకటస్వామి, ఉపేందర్, రవి, దామోదర్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా.. ఆశలు ఆవిరేనా..?

ఆర్థిక ఇబ్బందుల్లో అన్నదాతలు

నవతెలంగాణ-మలహర్‌రావు

రైతులకు అండగా నిలిచేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయనున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. బీమా ప్రీమియం మొత్తాన్ని చెల్లించనున్నట్లు భరోసా కల్పించింది. కాని వానాకాలం సీజన్ సాగు తుదిదశకు చేరుకున్నప్పటికీ బీమా అమలు తీరుతెన్నులపై మార్గదర్శకాలు విడుదల చేయలేదు. గత కొన్నేళ్లుగా పంటలు చేతికందే సమయంలో కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్లతో రైతన్నలు ఆర్థికంగా కుదేలవుతున్నారు.

తుది దశకు నమోదు

వ్యవసాయ విస్తరణాధికారులు చేపట్టిన పంటల నమోదు ప్రక్రియ తుది దశకు చేరుకుంటోంది. నిబంధనల ప్రకారం పంట విత్తన దశ సమయంలోనే బీమా అమలుకు ప్రీమియం చెల్లించాలి. వాణిజ్య పంటల బీమా ప్రీమియం చెల్లించే గడువు ఇప్పటికే ముగియగా, ఆహార పంటల ప్రీమియం చెల్లింపు గడువు కొద్దిరోజుల్లో ముగియనుంది. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 95 శాతం ప్రీమియం, రైతులు ఐదు శాతం చెల్లించేవారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఫసల్ బీమా పథకం కంపెనీలకు ప్రయోజనకరంగా ఉంటోందనే ఉద్దేశంతో 2018 నుంచి బీమాను పూర్తిగా ఎత్తివేసింది. దీంతో గత కొన్నేళ్లుగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందకుండా పోతోంది. 2023లో మాత్రం వడగళ్ల వానలకు పంటలు నష్టపోయిన రైతులకు కొంత మేర పరిహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇనుపుట్ సబ్సిడీ కింద సాయం చేసింది.



రైతుల అసంతృప్తి..

వివిధ పథకాలకు రూ.వందల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం పంటల బీమా అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై రైతుసంఘాల నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ముఖ్యంగా మానేరు బ్యాక్ వాటర్ తో మల్లారం, తాడిచెర్ల, కొండంపేట, ఇప్పలపల్లి, కుంభంపల్లి, పివినగర్, రావులపల్లి, వళ్లెంకుంట తదితర గ్రామాల్లో పంట బీమా పథకాలు లేకపోవడంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు.

శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానంలో వరలక్ష్మీ వ్రతం

పాల్గొన్న మహిళలు, భక్తులు




నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీశుభానంద అమ్మవారి ఆలయం వద్ద త్రిపురారి కృష్ణమూర్తి ప్రధాన అర్చకులు వారి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములతో సామూహిక వరలక్ష్మి వ్రతం కార్యక్రమం (ఉచిత) నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామస్తులు, భక్తులు 75 మంది మహిళలు పాల్గొని వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమం నిర్వహిం చుకు న్నారు. పూజలో పాల్గొన్న మహిళ భక్తులకు పూజా సామాగ్రి నైవేద్య ప్రసాదాలు దేవస్థానం తరఫున అందజేశారు. అనంతరం దేవస్థానం అర్చక స్వాములు మహిళలకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా దేవస్థానం సూపరిండెంట్ బుర్రి శ్రీనివాస్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

వేంకటేశ్వర ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

నవతెలంగాణ-మల్హర్ రావు



శ్రావణమాసం పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడి చెర్లలోని వేంకటేశ్వర ఆలయంలో శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలు, నియ మనిష్ఠలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. అష్టలక్ష్మీల్లో వరలక్ష్మీ దేవికి ప్రత్యేకత ఉందని, శ్రావణమాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయని మహిళల ప్రగాఢ నమ్మకం. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోటగుళ్లలో ఘనంగా శ్రావణ వరలక్ష్మి వ్రతాలు

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రత పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో అర్చకులు నాగరాజు కార్యక్రమాలు ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి రుద్రాభిషేకం నందీశ్వర అభిషేకం నిర్వహించారు. వరలక్ష్మీ పూజా కార్యక్రమాల సందర్భంగా ఆలయంలోని భవాని మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అలంకరించారు. మహిళలు వరలక్ష్మి వ్రత పర్వదినం సందర్భంగా వాయినాలు సమర్పించుకున్నారు. మహిళలు నాగేంద్ర స్వామి పుట్ట వద్ద పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అభిషేకం అనంతరం స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు హారతి అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసారు.



రోడ్డంతా లారీ లేనా..!

ఇబ్బందుల్లో ప్రయాణికులు..

అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని మల్లారం ఇసుక క్వారీకి ఇసుక కోసం వచ్చిన లారీలు నిలుపుకోడానికి స్థలం లేక రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ నిలిపి ఉంచుతున్నారు. గురు, శుక్రవారాల్లో ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఈక్వారీకి వందకు పైగా లారీలు రావడంతో మల్లారం ఫారెస్ట్ నర్సరీ నుంచి మల్లారం క్వారీ వరకు సుమారు రెండు కిలో మీటర్ల మేర లారీలు నిలిచాయి. ఇసుక కోసం క్వారీలకు వెళ్లే లారీల కోసమే రోడ్లు అన్నట్లుగా మారిపోయాయి. లారీలు రోడ్డుపై నిలపడంతో తాడిచర్ల నుంచి కొయ్యూర్ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఈ లారీలతో గత నాలుగైదు రోజులుగా ఇదే పరిస్థితి ఉందని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డుపై లారీలు నిలిచి ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము, దూలితో ఇబ్బందులు పడు తున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు, ప్రజలు కోరుతున్నారు.

ఫర్టిలైజర్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పమ్మిడి సాగర్ రావు ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన పమ్మిడి సాగర్ రావు రేండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా తెలిపారు. శుక్రవారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలో సమావేశం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా పగడాల గట్టయ్య, తొగరి శ్రీనివాస్, అధ్యక్షుడుగా పమ్మిడి సాగర్‌రావు, ఉపాధ్యక్షుడుగా తాళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మ రమేష్‌రెడ్డి, కోశాధికారిగా అల్లాడి సురేష్, సమాచార సంయుక్త కార్యదర్శిగా బుర్ర సుధాకర్‌లు ఎన్నికయ్యారు. రైతులకు అందుబాటులో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సరసమైన ధరలు అందిస్తామని ఈసందర్భంగా అధ్యక్షుడు సాగర్ రావు వెల్లడించారు.

రైతు కుటుంబానికి రైతు స్వరాజ్య వేదిక ఆర్థిక సాయం


నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవ్‌పూర్ మండలంలోని మద్దులపెల్లి గ్రామానికి చెందిన అ ట్యారి మోహన్ తండ్రి, బాలయ్య అనే కౌలు రైతు 2018 అక్టోబర్ 1న అప్పుల బాధతో, ఆత్మహత్య చేసుకున్నాడు. రెండు సంవత్సరాలుగా మద్దులపెల్లి లో రెండు ఎకరాలు, బస్వాపూర్‌లో, తన బందువుల దగ్గర 3 ఎకరాల విస్తీర్ణంలో పత్తి సాగు చేశారు. దానికి గాను రెండు సంవత్సరాల రూ.2 లక్షల 50 వేల అప్పు కాగా, అధిక వర్షాలతో పంట నష్టం జరిగింది. ఈ సందర్భంగా, తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేక, కాటారాం మండలం బస్వాపూర్‌లో, పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటినుండి గత బీఆర్ఎస్ ప్రభుత్వం, రైతు ఆత్మహత్య కుటుంబాలను ఆదుకోవడం కోసం, 194 జీవో తెచ్చినప్పటికిని ఆకుటుంబానికి ఎలాంటి సాయం అందించలేదు. వారి కుటుంబ బాధలు చూడలేక గురువారం రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో ఆకుటుంబాన్ని, పరామర్శించారు. అట్టి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం ఐ ఫర్ ఫార్మర్స్ సంస్థ ద్వారా, ఆ కుటుంబానికి, రూ.40 వేలు ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చి, మేకలను కొని అందజేశారు.. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి, కొండల్‌రెడ్డి, ముక్క, ఐలయ్య రైతు స్వరాజ్య వేదిక, కో ఆర్డినేటర్స్ కర్నాటకపు సమ్మయ్యలు పాల్గొన్నారు.

కొడవటంచ దేవస్థానంలో.. ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

నవతెలంగాణ-రేగొండ:



మండలంలోని సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొడవటంచ ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా జరుపు కున్నారు. శ్రావణమాసంలో భాగంగా శ్రావణ శుక్రవారం కావడంతో భక్తులు ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి పిల్లాపాపలతో దేవాలయానికి చేరుకున్నారు. శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం నుండి నుండి సామూహిక,వరలక్ష్మి వ్రతలు, కుంకుమార్చనలు అత్యంత వైభవంగా జరిగినవి .అనంతరం ఆలయ వీదుల గుండా అమ్మ వారి గజవాహన సేవ అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం నీవేదన తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్, ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, డైరెక్టర్లు ఆలయ సిబ్బంది రవీందర్ శ్రవణ్ సుధాకర్ గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ- టేకుమట్ల



మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన బొడ్డు ఎల్లమ్మ, సోమనపల్లి గ్రామానికి చెందిన మారపెల్లి వంశీ, అంకుషాపూర్ గ్రామానికి చెందిన మేకల ఎల్లమ్మలు గురువారం రాత్రి మతి చెందడం జరిగింది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సతీష్ వెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి రవి, కోశాధికారి శాస్త్రాల కిరణ్, మాజీ సర్పంచ్‌లు ఎండి కమురుద్దిన్, పండుగ శ్రీనివాస్, మండలనాయకులు పోశాలు అల్లం ఓదెలు, బొల్లాపల్లి శ్రీనివాస్, నారాయణరావు, మధనయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
శనివారం ఆగస్టు 17, 2024 www.navatelangana.com

ప్రశంసతో బాధ్యత మరింత పెరిగింది

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామపంచాయితీ కార్యదర్శిగా ఈఓ సత్యనారాయణ అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయితీలో ఈఓ సత్యనారాయణను, జీపీ సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఉత్తమ ప్రశంసతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, గట్టు మంజుల, దామెర రవి, నర్సింహులు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త కోట చిన్న రామచంద్రు అనారోగ్యానికిగురై మృతిచెందగా శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు రవీందర్ ఆయన భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు అబ్దుల్లా, వంశీ, కనుకయ్య, సైదులు, జగన్‌రెడ్డి, నాగరాజు, కుమార్ పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-కొడకండ్ల



మహిళలపై కేటీఆర్ దుర అహంకారంతో అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఇన్చార్జి ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల అమలును జీర్ణించుకోలేక ప్రభుత్వంపై బురదజల్లేందుకు యత్నించడమే కాకుండా మహిళలపై దురుసుగా ప్రవర్తించడం ఆయన విజ్ఞతకు సరికాదన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామపార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ప్రశంసా

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రజలు, అధికారులు సహకారంతో ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలిచిందని మండలంలోని చాగల్లు గ్రామ పంచాయితీ కార్యదర్శి చుక్క లింగయ్య అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్ చేతుల మీదుగా చాగల్లు జీపీ కార్యదర్శిగా లింగయ్య ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, గ్రామస్తులు లింగయ్యను శుక్రవారం అభినందించారు.

ఉత్తమ సేవలకు మహిళా ఉద్యోగులకు గుర్తింపు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఉత్తమ సేవలకు గుర్తింపుగా మండలంలోని ప్రభుత్వ మహిళా ఉద్యోగులు మైనార్టీ సంక్షేమ వసతి గృహం ప్రిన్సిపాల్ మాధవీలత, రాఘవాపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి అనురాధ 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

చీటింగ్ కేసు నమోదు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని చాగల్లు గ్రామానికి చెందిన సత్తు లక్ష్మి అనే మహిళపై శుక్రవారం చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ జి.వేణు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన కోరం పుల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

అర్హులైన వారికి పథకాలు అందించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచన్నపేట మండల కేంద్రంలో జరిగిన మండల సమావేశానికి బీకే ఎంయూ మండల కార్యదర్శి దండు గుల ఐలయ్య అధ్యక్షత వహించారు. తదుపరి సీపీఐ జిల్లా కార్యవర్గ. స భ్యులు మంగళంపల్లి జనార్దన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతోందని ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇళ్లులేని వారికి ఇల్లు నిర్మాణం, మహిళలకు రూ.2500లు, వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు రైతులకు యిచ్చేవిధంగా, భూమి లేని చేనేత కార్మికులకు రూ.20లక్షలు యివ్వాలని ప్రభుత్వం ఆలోచన చేయాలని ఆయన కోరారు. రాబోయే కాలంలో సీపీఐ ఆధ్వర్యంలో గడప గడపకు గ్రామాల్లో ఆందోళన అవగాహన ప్రజలను కలుస్తామని ఈనెల 30న తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బంటు పాండు వెంకట్ రెడ్డి సుద్దాల యాదగిరి బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

- **స్టేషన్ ఘన్‌పూర్ సీఐ జి.వేణు**

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ వేణు హెచ్చరించారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో వాహనాల తనిఖీ చేశారు. తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఎస్సై వినయ్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ ఎల్లయ్య కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన చిలుముల్ల ఎల్లయ్య (కామ్రేడ్ ఎల్లయ్య) అనారోగ్యంతో ఆకాలం మరణం చెందగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు గుజె సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో వెన్నంటే ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఝాన్సీరెడ్డి అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిలుముల్ల రాజు, కోసని సోమిరెడ్డి, భాస్కర్, గాజుల నరేందర్, మద్యాల కొమురయ్య, శేఖర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు నిందితులు రిమాండ్‌కు తరలింపు

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

హత్యకు పాల్పడిన ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. సందర్భంగా సీఐ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 4న రాత్రి సమయంలో ఎడం సారమ్మ, ఏనక సరిత, ఎడం శివ నాగరాజు కలిసి వీరి దగ్గరి బంధువు గావిడి రాములును కర్రలతో తీవ్రంగా కొట్టారని, దీంతో రాములు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 10న మతి చెందినట్టు తెలిపారు. కాగా నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా రాములకు మూడు ఎకరాల భూమి ఉందని అతన్ని చంపితే ముగ్గురు పంచుకోవచ్చు అనే ఉద్దేశంతో అతని చంపడానికి ప్రయత్నించినట్లు వారి ద్వారా వెల్లడైందన్నారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై తాజుద్దీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాపన్న జయంతి ఉత్సవాలకు జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌కు గౌడ జేఏసీ, గౌడ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతిగౌడ్ శుక్రవారం ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం బిక్షపతిగౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి ఉత్సవాలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయమన్నారు.

కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అలరించిన ఎట్ హోం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమ హేంద్రనాయక్‌లతో కలిసి గురువారం రాత్రి కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ జిల్లాలోని అధికారులందరికీ ఎట్ హోమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు కుటుంబ సభ్యులతో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించినందుకు పోలీస్, జిల్లా అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ చేసిన మిమిక్రీ తదితర కార్యక్రమాలు చాలా అలరించాయి. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు, విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీఓ కొమురయ్య, ఏఓ రవీందర్, జిల్లా అధికారులు, సంబంధిత ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమరశీల పోరాటాలకు సిద్ధంకావాలి

- **విద్యారంగ సమస్యల పరిష్కారానికి నడుం బిగించాలి : మోకు కనకారెడ్డి**



నవతెలంగాణ-జనగామ

విద్యారంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులు సమస్యల పోరాటాలకు సిద్ధంకావాలని ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగానీ సుమా అధ్యక్షతన నిర్వహించగా కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యారంగంలో అనేకమైన సమస్యలు నెలకొన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ అక్షరాల రూ.8 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి అన్నారు. విద్యార్థులకు రావలసినటువంటి పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని, పాఠశాల,ఆశ్రమ పాఠశాలల్లో, కాలేజీ హాస్టళ్లలో, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ పోస్టులను, టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగంపై వివక్షను వీడి విద్యాశాఖమంత్రిని వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు చదువు, పోరాడు అనే నినాదంతో ముందుకు పోవాలని, భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలు పోరాటాలు చేయాలని ఆయన విద్యార్థులను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, పొదల లవకుమార్, రమేష్, యాకన్నా, ఆర్యా మురళి, సాగర్ చందన, కీర్తన, మనసా, ధన్వంతి తదితరులు పాల్గొన్నారు.

సఖీ కేంద్రం నిర్వహణకు స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకోవాలి

- **జిల్లా సంక్షేమ శాఖ అధికారి జెట్టి జయంతి**

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమశాఖ ద్వారా సఖి కేంద్రం సంయుక్త నిర్వహణ కోసం అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జెట్టి జయంతి శుక్రవారం తెలిపారు. మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖతో పాటు సఖి కేంద్రంలో పనిచేయడానికి దరఖాస్తులను అందించాలని పేర్కొన్నారు. అవసరమైన పూర్తిసమాచారం కోసం వెబ్సైట్ https://jangaon.telangana.gov.in పరిశీలించి సంబంధిత డాక్యుమెంట్లతో దరఖాస్తును కలెక్టరేట్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళా, శిశు, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమశాఖ, గ్రౌండ్ ఫ్లోర్ రూమ్‌నెంబర్ 6, పిన్ కోడ్ 506167 వద్ద 2024 ఆగస్టు 23 సాయంత్రం 5 గంటల వరకు అందచేయాలన్నారు. దరఖాస్తుల స్వీకరణ గడువు పోస్టల్ లేదా ఏదేని జాప్యం, ఆలస్యం కాబడిన దరఖాస్తులను పరిశీలించబడవన్నారు. ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు చేయడానికి, మార్పులు చేయడానికి జిల్లా కలెక్టర్, చైర్మెన్ పూర్తి అధికారాలు ఉన్నాయన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జనగామ ద్వారా ఇదివరకు సఖి ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ కొరకు ఇవ్వబడిన నోటిఫికేషన్ రద్దు చేయడం జరిగిందని, గతంలో నోటిఫికేషన్ ప్రకారం ఏజెన్సీ కొరకు దరఖాస్తు చేసుకున్న ఎన్జీవోలు ప్రస్తుతం నోటిఫికేషన్ ప్రకారం మరలా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్: 6303809964/ 9948138279 ద్వారా సంప్రదించవచ్చునన్నారు.

మెయిల్ అడ్రస్ **dwojagaon@gmail.com** దరఖాస్తులు పంపాలన్నారు.

వ్యక్తి పురోభివృద్ధికి చదువే ప్రధానం : డీటీవో శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ జనగామ

సమాజంలోని ఏ వృత్తి వారికైనా సమస్యల నివారణకు వ్యక్తి పురోభివృద్ధికి విద్యనే ప్రధానమని జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి స్వరూపలు అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో కౌండిన్య పరపతి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు కుర్రేముల యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల ప్రతిభ పురస్కారాల వేడుకలో 2023-24 విద్యా సంవత్సరంలో 10/10 మార్కులు సాధించిన గౌడ విద్యార్థులకు నగదు పారితోషికాలతో పాటు జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న అనేకమంది ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. కష్టపడి చదివి ర్యాంకులు సాధించడం వల్ల తల్లిదండ్రులను సంతృప్తి పరచడంతోపాటు తాము జీవితాల్లో ఉన్నతస్థాయిలో స్థిరపడవచ్చునని అన్నారు.

జనగామ ప్రాంతానికి చెందిన ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం ఈ తరం విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. వారు ఎంతో శ్రమపడి విద్యార్థిగా విద్యాభ్యాసం చేస్తూనే ట్యూషన్లు బోధించి, ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరానికి చేరారని వక్తలు గుర్తు చేశారు. ఈ సందర్భంగా జి.నవ్య, పి.కిషోర్, వి.హర్షిత, డి.నితిన్, కే.వర్ధిని, పి.భావన, పి.సాయికిరణ్ లకు నగదు పురస్కారాలు అందించారు. ఇటీవల తమ ఉద్యోగంలో పదోన్నతి పొందిన పరపతి సంఘం సభ్యులు ఎం.ఐలయ్య, బి.చొక్కయ్య, బి.సుధాకర్, టి.సిద్ధిమల్లయ్య, ఎ.నగేష్, డి.రమేశ్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు కన్న పరశురాములు మాట్లాడుతూ పరపతి సంఘం ప్రారంభం నుండి యాదగిరి నేతృత్వంలో ఆర్థిక అభివృద్ధితో పాటు విజ్ఞాన కార్యక్రమాలు నిర్వహించి సభ్యులలో సౌభ్రాతత్వం ఐక్యతను పెంపొందిస్తున్నారని అంటూ వారి కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఓకె.రాంప్రసాద్, గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు పెద్ది వసంత మెమోరియల్ ట్రస్టు చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు మెకపోతుల ఆంజనేయులు, సంఘం కార్యదర్శి అంబటి రాజయ్య, ఉపాధ్యక్షుడు వి. విజయకుమార్, కోశాధికారి దూడల రమేష్, నాయకులు అంబటి అంజయ్య, మాచర్ల ప్రభాకర్, రాజబోస్, బూరుగు శ్రీనివాస్, బైరాగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రెండు క్రషర్ల మధ్య కరిగిపోతున్న కూషిగుట్ట ఖనిజ సంపద



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి పట్టణ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కూషిగుట్టకు ఇరువైపులా రెండు క్రషర్లతో గత పదేళ్లుగా గుట్ట ఖనిజ సంపదను కరిగిస్తున్నారు. రాయిని తొలుచుటకుకొరకు నిత్యము గుట్టకు డ్రిల్లింగ్ వేసి బాంబులతో పేల్చడం ద్వారా ధ్వనికాలుష్యం ఏర్పడుతుందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో క్రషర్ ద్వారా వెలుపడే దుమ్ము ధూళి కూడా పరిసర ప్రాంతాల్లోని రైతుల పంటలకు దుమ్ము పేరుకు పోయిపంటలకు అంతరాయం కలుగుతుందని రైతులు వాపోతున్నారు. గుట్ట బండను బ్లాస్ట్ చేయడానికి సుమారుగా 20 నుండి 30ఫీట్ల లోతు వరకూ డ్రిల్ చేయడం వల్ల పరిసర ప్రాంతాలలోని రైతుల పంట భూముల్లోని బోర్ల భూగర్భ జలాలు ధ్వని ప్రభావం వల్ల అడుగంటి పోయే ప్రమాదం ఉందని రైతులు చర్చించుకుంటున్నారు. అత్యంత సమీపంలోనే ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయమునకు సంవత్సరం పొడుగునా భక్తులు సందర్శనకు వస్తుంటారు. ఆలయ సందర్శనకు వచ్చిన భక్తులు కూడా దుమ్ము, ధ్వని కాలుష్యానికి నిరసన తెలుపుతున్న సంఘటనలు గతంలో నెలకొన్నాయి. రైతుల సంక్షేమం దృష్ట్యా, మూగజీవాలు, జంతు జాలము ప్రయోజనం కొరకు, సమాజ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రభుత్వం క్రషర్ల లైసెన్సును రద్దుచేయాలని పలు ప్రజా సంఘాలు, ప్రజలు కోరుతున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ తెలిపారు. మండలంలోని వడ్లకొండలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో మాలోతు శంకర్‌నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఇంటి వద్ద ఉన్న పాత గోళాలు, పాత టైర్లు, కొబ్బరి బోండాలలో నీరు నిల్వ ఉంచకూడదని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సునీల్, ఈసీ రాజు, ఆశ కార్యకర్త వల్లందాస్ లక్ష్మిస్థానికులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులను నియమించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారితో పాటు రెవెన్యూ అసిస్టెంట్‌ను నియమించాలని తెలంగాణ రెవెన్యూ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు భూక్యా కస్నా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.గత ప్రభుత్వా నిర్ణయంతో విఆర్ఓ, వీఆర్ఏలను ఇతర శాఖలకు పంపించారని, దీంతో రెవెన్యూ శాఖలో పనులు ముందుకు సాగడం లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారిని రెవెన్యూ గ్రామానికి ఒక అధికారి చొప్పున నియమించాలని కోరారు.

గీత కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తాం

నవతెలంగాణ-ములుగు

కల్లు గీత కార్మికుల అమరుల స్ఫూర్తితో కల్లు గీత కార్మికుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తామని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ములుగు మండలం బండారు పల్లి గ్రామానికి చెందిన కీర్తి శేషులు పొన్నం భాస్కర్‌గౌడ్ కల్లు గీత కార్మిక సంఘం డివిజన్ మాజీ అధ్యక్షులు, గణపురం మండలం బుద్దారం గ్రామానికి చెందిన కీర్తి శేషులు నాగపూరి సాంబయ్య గౌడ్, కేజీ కేస్ జిల్లా కమిటీ మాజీ సభ్యుల కుటుంబాలను కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు.అనంతరం వారు మాట్లాడుతూ తాటి చెట్లు ఎక్కుచున్న అందరికి సెప్టి మోకులు ఇవ్వాలని. బైక్‌లు ఇవ్వాలని, ఏజెన్సీలో అనాదిగా కల్లు గీతవృత్తి చేస్తున్న కార్మికులందరికీ ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరుల కుటుంబ సభ్యులతో పాటు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు. కక్కెర్ల అశోక్ గౌడ్, బండారు పల్లి సోషటి అధ్యక్షులు చెంద్ర గిరి బిక్షపతి గౌడ్, రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ములుగు : మండలంలోని, పతిపల్లి, కాశిందేవిపేట సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టీజీ ఎన్పీడీసీఎల్ ఏఈ సాయికష్ణ శుక్రవారం తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ఆ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

వెంకన్న సన్నిధిలో వరలక్ష్మీ పూజలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూరు బుగులు వెంకన్న సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.లక్ష్మీ ప్రసన్న, కె.మోహన్, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కష్ణమాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే నియోజక వర్గం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజక ఇంచార్జ్ కొలిపాకసతీష్, సునీత దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి వరలక్ష్మీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కలకోట రామానుజాచార్యులు, పసుల నాగరాణి, అనూష, కోమల, సంధ్య, రమ, మమత, తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ స్వామి ఆలయంలో వరలక్ష్మీ పూజలు

బచ్చన్నపేట : వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మండల కేంద్రంలోని మహిళలు మార్కండేయస్వామి ఆలయానికి అధిక సంఖ్యలో హాజరై వ్రతాన్ని ఆచరించారు. ఈ పూజలు ఆలయ పూజారి గణపురం ఆనంద్ పూజ నిర్వహించి మహిళలకు ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ పూజలో ఘనపురం కవిత, సందెల అమల, గోలి పద్మ మంజుల,సందెల నర్మద తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలో గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బీ అర్ ఎస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోసంగి శ్రీనివాస్ మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పార్థివ దేహాన్ని సందర్శించి, పులమాల వేసి, నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దండిగా సత్యనారాయణ , తాజా మాజీ ఉపసర్పంచ్ గువ్వలరవి, మాజీ జడ్పీటీసీ గోసంగి కృష్ణయ్య ఎంపీటీసీల ఫోరం తాజా మాజీ మండలాధ్యక్షుడు గండి మంగమ్మ యాదగిరి, దిశా కమిటీ మాజీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, మండల యూత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి,సీనియర్ నాయకులు కుమార్ , హరికష్ణ ,గండి చందు, మల్లయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

గోసంగి శీను గుండెపోటుతో మృతి చెందగా బీఆర్ఎస్ నాయకుడు కత్తుల రవిరెడ్డి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వీరితోపాటు గ్రామంలో ఉన్న ముఖ్యనాయకులు సహాయంతో ఆ కుటుంబానికి రూ.12,500లు గుమ్మడవెల్లి కార్యకర్తల సమక్షంలో నగదు అందించారు.

ఉత్తమ జీపీలకు అవార్డులు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల, పల్లగుట్ట, క్రి గూడెం గ్రామాలకు ఉత్తమ అవార్డులు లభించాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ చేతుల మీదుగా ఎంపిఓ, ప్రత్యేకాధికారి మధుసూదనాచారి, శేషు కుమార్, రాంబాబు, బాపు నాయక్ ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని గంగాపురంలో దండెం విజయ అనారోగ్యంతో మరణించగా అదే గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు జిల్లెల దయాకర్ రెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నూకల బాలరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల నర్సింహు లు, ఎడ్ల మదుసూదన్‌రెడ్డి, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, జ్యోతి ఉమపతి,జిల్లెల జెలం దర్ రెడ్డి, ఇండ్ల రాములు,బందారం దనుంజయ్యగోపోగోని యాదగిరి, బందారం నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

నెల్లుట్ల ఫౌండేషన్ ఐదవ వార్షికోత్సవం

నవతెలంగాణ-లింగాలఘనపురం



నెల్లుట్ల ఫౌండేషన్ జనగామ జిల్లా పంచమ వార్షికోత్సవ వేడుకలను భారీ ఎత్తున నిర్వహించినట్లు గురువారం రాత్రి ఆ సంస్థ అధ్యక్షులు నెల్లుట్ల రవీందర్ రావు తెలిపారు .ఈ సందర్భంగా ఫౌండేషన్ గత కొంతకాలంగా నిరంతరాయంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలపై సమగ్ర నివేదికను, సభకు సమర్పించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ- యాదాద్రి జిల్లాలకు చెందిన వివిధ రంగాలకు చెందిన 20 మందిని ఘనంగా సత్కరించి సన్మానించింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడగా డాక్టర్ సుగుణాకర్ రాజు , పొట్లపల్లి శ్రీధర్ రావు , ఆడెపు రవి, సింగర్ రహమాన్ కొలిపాక బాలయ్య , భాగవతార్ లక్ష్మీ నారాయణ , పోరెడ్డి రంగయ్య , అరుంధతి , త్రిపురారి పద్మ , కత్తుల లక్ష్మీ , బుదారపు లావణ్య గారలేకాక కోడెం కుమార్, జనగామశంకర్, గట్టగళ్ళ సంజీవ, మోటే యాదగిరి, కళాకారుడు కృష్ణ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

నవతెలంగాణ-ఆత్మకూరు

బిజెపి పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని డాక్టర్ పగిడాల కాల్ ప్రసాద్ అన్నారు. మల్కపేట గ్రామ సీనియర్ నాయకులు ఓన్నాల రమేష్ గుండె పోటు తో అకాలమరణం చెందగా భౌతిక కాయాన్ని కాశీప్రసాద్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ముత్యాల శ్రీనివాస్ గౌడ్, , బలవంతుల రాజు, ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, భయ్యా పైడి, సముద్రాల రవి, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మాడిశెట్టి పోశాలు, జిల్లెల్ల రజనీకాంత్, కోరుకోప్పుల ప్రశాంత్,పెండ్యాల సునీల్ రెడ్డి,గుండబోయిన సతన్,సర్వు అశోక్,బండారు అంజయ్య, బలభద్ర సాయిరాం, బుస్సరజిని, కోరుకోప్పుల సురేష్, గుండబోయిన రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ వర్ధంతి వేడుకలను శుక్రవారం కాశిబుగ్గ జంక్షన్‌లో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు సముద్రాల పరమేశ్వర్ వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సముద్రాల పరమేశ్వర్ మాట్లాడుతూ వాజ్‌పాయ్ జన్మదినాన్ని భారత ప్రభుత్వం సుపరిపాలన దినోత్సవంగా జరుపుకుంటుందన్నారు. రాజ్యసభ, లోక్ సభ సభ్యుడిగా, ప్రధానిగా దేశానికి వాజ్‌పేయి చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2015లో భారత అత్యున్నత పురస్కారం భారతరత్నతో సత్కరించిందన్నారు. కాశిబుగ్గ జంక్షన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో త్వరలోనే ఆయన విగ్రహాన్ని నెలకొల్పుతామన్నారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిద్ధోజు శ్రీనివాస్, మార్టిన్ లూథర్, కోట సతీష్, రాఘవ చారిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ ఎఫెక్ట్



అయ్యగారిపల్లిలో ఇంటింటా ఫీవర్ సర్వే

వైద్య శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ -ఇనుగుర్తి

మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో పది రోజులుగా విశ్వ జ్వరాలు విజృంభిస్తూనాయి. గ్రామస్తులు చికున్ గున్యా తో ప్రతి ఇంటింటా ఇద్దరు ముగ్గురు మంచం పట్టడంతో "మంచం ఎక్కిన అయ్యగారి పల్లి"అనే కథనానికి ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, పారిశుధ్య చర్యలు, ఇంటింటా ఫీవర్ సర్వే శుక్రవారం చేపట్టారు. వైద్య శిబిరంలో 68 మందికి పరీక్షలు నిర్వహించి జ్వరంతో ఉన్నవారికి మందులు పంపిణీ చేసినట్లుగా వైద్యాధికారి తెలిపారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండటం, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడానికి ఇంటింటా ఫీవర్ సర్వే చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ భిక్షపతి, ఎంఎల్ హెచ్ పి ప్రవీణ్, కష్ణవేణి, అల్లిక, ఆశావర్కర్లు పాల్గొన్నారు

ట్రైబల్ వెల్ఫేర్ డీడీని కలిసిన ఆదివాసీ ఉద్యోగులు

నవతెలంగాణ-గూడూరు



బదిలీలో భాగంగా నూతనంగా మహబూబాబాద్ జి ల్లాకు ట్రైబల్ వెల్ఫేర్ డీడీగా బాధ్య తలు చేపట్టిన సైదా మాలోత్‌ని జిల్లా కేంద్రంలో ఆది వాసి టీచర్ అసోసియేషన్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించి విజయ వంతం చేయాలని, పలు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సువర్ణపాక పాపారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం సురేందర్‌రావు, జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, రేగా పాపారావు, గూడూరు మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న, పూనెమ్ పూర్ణచందర్, బిజ్జ సుదర్శన్‌లు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారికి శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో బీసీ డెవలప్‌మెంట్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీసీ డెవలప్‌మెంట్ జిల్లా శాఖ అధికారి నరసింహ స్వామి జిల్లా ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈసందర్భంగా నరసింహస్వామి శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహబూబాద్ జిల్లా అధ్యక్షులు బోర్రాజు లింగన్న, బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మంద శశి కుమార్, బీసీ నాయకులు నరేష్ యాదవ్, గిరిజన నాయకులు వినయ్‌నాయక్, దళిత నాయకులు పుచ్చకాయల ఉపేందర్, పుచ్చకాయల మనోహర్, బీసీ డెవలప్‌మెంట్ జిల్లా శాఖ ఆఫీస్ సిబ్బంది, సందీప్ శ్రీకర్ యాకూబ్‌పాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెద్దవంగర:



ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు పొందిన పెద్దవంగర ఎంపీడీవో వేణుమాధవ్‌ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో నాయకులు శాలువాతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అంకితభావంతో విధులు నిర్వహించినప్పుడే ప్రత్యేక గుర్తింపు పొందుతారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా ఎంపీడీవో జిల్లా ఉత్తమ అధికారి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, సీనియర్ నాయకులు దుంపల శ్యాం, బానోత్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాంనాయక్, బానోత్ సోమన్న, వేణు, నరేష్, వీరారెడ్డి, యాకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడికి ఎంపీ ఎమ్మెల్యేల హామీ

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని కొత్తపేట గ్రామ బస్టాండ్ సెంటర్ వద్ద శుక్రవారం మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కార్యకర్తలతో మాట్లాడారు. ఈక్రమంలో గ్రామానికి చెందిన దివ్యాంగుడు మూడుచక్రాల స్కూటీని మంజూరు చేయాలని కోరగా కలెక్టర్‌తో మాట్లాడి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కంబాల ముసలయ్య, మాజీ ఎంపీటీసీ సనప సోమేష్, రాంబాబు, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దామెరకు బదిలీపై వెళ్లిన వ్యవసాయ శాఖాధికారి రాకేష్

నవతెలంగాణ-గూడూరు

మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా మండల వ్యవసాయశాఖ అధికారిగా విధులు నిర్వహించిన ఎ.రాకేష్ బదిలీలో హనుమకొండ జిల్లా దామెర మండల వ్యవసాయ శాఖ అధికారిగా బదిలీ అయ్యారు. గత ఏడు సంవత్సరాలుగా మండలంలో విస్తృతంగా రైతులకు సేవలందించి గుర్తింపు తెచ్చుకున్నారు. గూడూరు వ్యవసాయ శాఖ అధికారిగా నిజామాబాద్ జిల్లా కర్మపల్లి మండలం నుండి అబ్దుల్ మాలిక్ బదిలీ పై వచ్చారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-పెద్దవంగర:



పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రానికి చెందిన అనపురం సోమయ్య (72) వృద్ధాప్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, సీనియర్ నాయకులు దుంపల శ్యాం, బానోత్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాంనాయక్, బానోత్ సోమన్న వేణు, నరేష్, వీరారెడ్డి, యాకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-గూడూరు



మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో దగ్ధం చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకన్న మాట్లాడుతూ తీవ్రమైన పదజాలంతో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి వారిని దూషించే విధంగా యావత్ తెలంగాణ మహిళలు తలదించుకునే విధంగా అహంకారపూరితమైన అవహేళన చేస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు నియంత పోకడ అహంకారమైన మాటలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, గూడూరు మండల్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మల్హర్ లో భారీ వర్షం..

నవతెలంగాణ-మల్హర్ రావు.



శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి మండలంలో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఎడ్లపల్లి గ్రామపరిధిలోని అటవీప్రాంతంలో ఉన్న చిన్నతరహా బొగ్గులవాగు ప్రాజెక్టు, తాడిచెర్ల గ్రామపరిధిలోని చిన్నతరహా కాపురం చెరువు మత్తళ్ళు దుకాయి. మానేరు, తీగలవాగులు ఉధృతంగా ప్రవహించాయి.ఎడ్లపల్లి గ్రామంలో పలు ఇళ్ళలో వర్షపు నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. లోతట్టు ప్రాంతాల్లో పత్తి పంటలు నీట మునిగాయి. మానేరు ఉగ్రరూపం దాల్చడంతో పరివాహక ప్రాంతాల్లో ఉన్న పొలాల రైతులకు బ్యాక్ వాటర్ భయం పట్టుకుంది. కొన్ని రోజులుగా ఇలాంటి పెద్ద వర్షం లేకపోవడంతో పంటలకు జీవం పోసినట్లుగా అయిందని రైతులు ఒకవైపు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న రైతులు మాత్రం తమ పంటలు ఏటా చేతికొచ్చే సమయంలో మానేరు వరద ఉధృతికి ఆరుగాలం కష్టం అందకుండా నీటిపాలవుతుందని ఆందోళన చెందుతున్నారు.

అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి



జనరల్ బాడీ సమావేశంలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ప్రతి ఒక్క అధికారి నిత్యం ప్రజలకు అందుబాటులోఉండాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో అధికారుల జనరల్ బాడీ రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ మాట్లాడుతూ మండలంలోని అధికారులు ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండాలని, ప్రజల కోసం పని చేయండి- ప్రజలు సమస్యలతో వస్తే వెంటనే స్పందించి పరిష్కారం చేయాలన్నారు. ప్రతినెలా సంబంధిత అధికారులు రివ్యూ మీటింగ్‌లో పాల్గొనాల్సిందే. రివ్యూ మీటింగ్‌లో పాల్గొనని అధికారులపై తక్షణమే చర్యలు ఉంటాయని, మండల అధికారులు, గ్రామస్థాయి సెక్రటరీ వరకు రివ్యూ మీటింగ్‌లో పాల్గొనాల్సిందే పాయింట్ టూ పాయింట్ చెప్పాల్సిందేనన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య కొరత ఉండకూడదన్నారు.

వైద్యాధికారులు నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు..

రెవెన్యూ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. విద్యుత్ అధికారులు నిత్యం రైతుల విషయంలో విద్యుత్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏఒక్క అధికారికైనా ప్రజలు ఫోన్ చేస్తే తక్షణమే స్పందించాలన్నారు. ఫోన్ స్పందించని ఎడల ఆయొక్క బాధితులు నా దగ్గరికి వస్తే మాత్రం అధికారుల పైన కొరడా ఝులిపిస్తానన్నారు. కఠిన చర్యలు వెంటనే తీసుకుంటానన్నారు. అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తే మాత్రం సహించబోనని గట్టిగా హెచ్చరించారు. ఒక్క అధికారి అయినా సరే విధులకు రాకుండా కిందిస్థాయి అధికారులకు ఫోన్ చేసి పనులు చేపిస్తానంటే ఆయా అధికారులను శాశ్వతంగా ఇంట్లోనే కూర్చోబెడతానన్నారు. ప్రతి ఒక్క అధికారి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాన్నారు. మండల కేంద్రం నుండి ప్రజలు నా దగ్గరికి వచ్చి ఒక్క కంప్లేట్ చేసినా సరే ఇకపై నుండి ఉపేక్షించేదే ఉండబోదన్నారు. అధికారులు పనిని సక్రమంగా పాటించాలన్నారు. ఈనాలుగున్నర సంవత్సరాలు ప్రతి ఒక్క అధికారిని నిత్యం పర్యవేక్షిస్తూనే ఉంటానన్నారు. అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే తనను స్పందించాలని, వారి యొక్క సమస్యలకు వెంటనే పరిష్కారం చూపుతానన్నారు. అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే మాత్రం అయా అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజలు ఏ సమస్య పైన అయినా సరే ఫోన్ చేస్తే వెంటనే స్పందించాలని ఆ పనిని వెంటనే జరిగేలా చొరువచూపాలని అధికారులకు హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా సరే అధికారులను వెంటనే స్పందించాలన్నారు. లేనిఎడల ఉపేక్షించేది లేదని వారిపైన ఖచ్చితంగా చర్యలు ఉంటాయని గట్టిగా హెచ్చరించారు .ప్రభుత్వం చేపడుతున్న ప్రజా కార్యక్రమాలు ప్రజలకు అందే విధంగా అహర్నిశలలు అధికారులు కృషిచేసి పని చేయాలన్నారు. లేనిచో వారిపైన కఠిన చర్యలు ఉంటాయని, ఖచ్చితంగా అధికారులు ప్రజల పక్షాన నిత్యం పనిచేయాలన్నారు. వారి నుండి ఎలాంటి ఫిర్యాదు నా దరికి రాకుండా అధికారులు సక్రమంగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో కేసముద్రం ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, ధన్నసరి కోపరేటివ్ సొసైటీ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు , తహసిల్దార్ దామోదర్, మండల మండల పరిషత్ అధికారులు, వివిధ శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ ఆఫీసులో దళారీ వ్యవస్థను అరికట్టాలి

నిజమైన బిల్డింగ్ నిర్మాణ కార్మికులకు సంక్షేమ కార్డులందించాలి
బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య.

నవతెలంగాణ -మరిపెడ

బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డును కొంతమంది దళారులు నిర్మాణ రంగంతో సంబంధం లేని పీఎం వాళ్లకు అధిక డబ్బును వసూలు చేసి సంక్షేమ బోర్డు కార్డును ఇప్పిస్తున్నారని తక్షణమే దళారీ వ్యవస్థను కట్టడి చేయాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం మరిపెడ గ్రామంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ (సీఐటీయూ) యూనియన్ గ్రామ కమిటీ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ఇస్తున్న కార్డులను కొంతమంది దళారీలు తమ అవసరాల కోసం డబ్బులు ఎక్కువ తీసుకొని బిల్డింగ్ రంగానికి సంబంధాలు లేని కార్మికుల్ని అందరికీ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులని ఇస్తూ నిజమైన కార్మికులకు అన్యాయం చేస్తున్నారని వారన్నారు. దీనికి సంబంధించిన అధికారులు తక్షణమే స్పందించి దళారీ వ్యవస్థను అరికట్టి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బోగస్ కార్డులను రద్దుచేసి నిజమైన కార్మికులకు లబ్ధి జరిగే లాగా చూడాలని, ట్రేడ్ యూనియన్ రంగంతో సంబంధం ఉన్న కార్మికుల్ని ఆ యూనియన్ లెటర్ ప్యాడ్‌తో రిజిష్టర్ నెంబర్ తో వచ్చిన కార్మికులకు మాత్రమే అర్హత కల్పించాలని వారు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డెలివర్ మ్యారేజ్ నార్మల్ డెత్ యాక్సిడెంట్ డెత్ క్లైములను తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. బిల్డింగ్ అండ్ అదర్స్ కన్‌స్ట్రక్షన్‌ఫెడరేషన్ (సీఐటీయూ) మరిపెడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండ వీరస్వామి, నాయకులు సూరబోయిన భిక్షం, సైదులు, బాషిపంగు లక్ష్మణ్, సూరారపు మహేష్, బాష్పంగు నరేష్, శ్రీను, వెంకన్న, గంధసిరి శ్రీను, బొల్లి రమేష్, వెన్నె ఉపేందర్, వెంకన్న, కొమ్మనబోయిన రమేష్, భాష్పంగ్ మదర్, పేరం ఉపేందర్, ఎడేల్లి లింగన్న, తదితరులు ఉన్నారు.



నిరుపయోగంగా హరిపిరాల గ్రంథాలయం

అధికారులు గ్రంథాలయాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలి

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



హరిపిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం ఎప్పుడు చూసినా దాని యొక్క తలుపులు మూసి ఉంచుతూ ఆ గ్రంథాలయాన్ని ఉపయోగంలో లేకుండా గవర్నమెంట్ నిధులు సమకూర్చకుండా నిర్మించి వదిలేశారని ఎమ్మార్పీఎస్ తొర్రూరు మండల అధ్యక్షులు తలారి అశోక్ తెలియజేశారు. గ్రామంలో గ్రామపంచాయతీలో ఇంటి పన్ను వసూళ్లలో గ్రంథాలయపు పన్ను అని ప్రత్యేకంగా వసూలు చేస్తూ ఉన్న గ్రంథాలయాన్ని ఉపయోగంలోకి తీసుకురాకపోవడం గమనార్హం. గ్రామంలో అనేకమంది విద్యార్థులు అనేకమంది యువకులు అనేక మంది పాఠకులు ఉన్నారు. చదువుకోవడానికి ఆఫీస్ ఉండి, ఫర్నీచర్ ఉండి, పుస్తకాలు ఉండి, దానిని ఉపయోగం లోనికి తీసుకురాకపోవడం యువకులు, పాఠకులు, ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా ప్రభుత్వాధికారులు, గ్రామపంచాయతీ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు అందరూ గ్రంథాలయాన్ని ఉపయోగంలోకి తీసుకువచ్చి కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు ప్రిపేర్ అవుతున్నటువంటి ప్రతి విద్యార్థికి యువకులకు గ్రంథాలయాన్ని అందుబాటులో ఉంచాలని కోరారు.

దివంగత మాజీ ఎమ్మెల్యే దుగ్యాల సేవలు చిరస్మరణీయం

దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తురు మల్లేష్

నవతెలంగాణ-తొర్రూరు



దివంగత మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వేడుకలు నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ బీఏఎంఎస్ చదివిన దుగ్యాల శ్రీనివాసరావు తొలినాళ్లలో వైద్యుడిగా సేవలు అందించారని, తదనంతరం రాజకీయాల్లో అడుగిడి పంథిని పీఏసీఎస్ చైర్మన్‌గా రాజకీయాల్లో తొలి అడుగు వేశారన్నారు. 2004లో చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి) శాసనసభ్యుడిగా 13 రోజుల్లోనే అఖండ మెజారిటీతో గెలుపొంది సరి కొత్త రికార్డు సృష్టించారన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు. తొర్రూరు ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ సివిల్ కోర్టు, గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు, రూ.వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత దుగ్యాలకే దక్కిందన్నారు. ప్రజా నాయకుడు మృతిచెందినా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో దుగ్యాల ట్రస్ట్ సభ్యులు వల్లపు రాజు, మిట్టకోలన్ లక్ష్మణ్, ఇట్టే సోమిరెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు వయోవృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తొర్రూరు ఆధ్వర్యంలో శనివారం (నేడు) స్థానిక లయన్స్ క్లబ్ సేవా భవనం లో వయోవృద్ధులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ ఆయుష్ ఆయుర్వేద సీనియర్ డాక్టర్ పాలడుగు. కిరణ్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ శిబిరంలో 60 రాలు పైబడిన స్త్రీ, పురుషులందరికీ ఉచిత పరీక్షలు నిర్వహించి తగిన ఆయుర్వేద మందులు ఉచితంగా పంపిణీ చేయబడతాయని తెలిపారు. బిపి, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయన్నారు. కావున ఈప్రాంత వయోవృద్ధులందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని డాక్టర్ కిరణ్ కుమార్ కోరారు.

కొత్త రోడ్ల కోసం పాత రోడ్లను ధ్వంసం చేస్తున్న ట్రిప్పర్లు

అడ్డుకున్న వెంకటాపురం గ్రామస్తులు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

కొత్త రోడ్ల కోసం పాత రోడ్లను ధ్వంసం చేస్తున్న ట్రిప్పర్లను మండలంలోని వెంకటాపురం గ్రామంలో అడ్డుకున్నారు వివరాల్లోకి వెళితే హరిపిరాల గ్రామంలో నూతనంగా చేపట్టిన బీటీ రోడ్ల నిర్మాణానికి మండలంలోని క్రషర్ మిల్లర్ల నుండి అధిక లోడుతో కంకర ఇతర సామాగ్రిని తరలిస్తూ ఓవర్‌స్పీడ్‌తో గ్రామంలో ప్రయాణించడంతో వెంకటాపురం గ్రామస్తులు భయాందోళన చెంది, గ్రామస్తులకు ఎటువంటి ప్రమాదాలు జరుగుతాయో ననే ఉద్దేశంతో గ్రామస్తులు ఏకమై వీరికి తోడు హరిపిరాల గ్రామానికి చెందిన ప్రజలు కూడా ఏకమై ఓవర్ స్పీడ్ తో తరలిస్తున్న ట్రిప్పర్లను అడ్డుకున్నారు.

ఘనంగా సామూహిక కుంకుమార్చన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రంస్టేషన్ సీతారామస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ సాయి సంతోషి సహకార మండలి ఆధ్వర్యంలో వాసవి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రాజేష్ శర్మ వేదమంత్రోచ్చారణల నడుమ మహిళలు అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు బిజ్జాల ప్రభాకర్, శ్రీసాయి సంతోషి సహాయ మండలి అధ్యక్షుడు తవిడిశెట్టి సుధాకర్, తడిశెట్టి రవీందర్, పాదుర్తి వెంకటేశ్వర్లు, వేమిశెట్టి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దళిత గిరిజనుల ఉద్యోగులను అవమానిస్తున్న డీఈవోను తొలగించాలి: కేవీపీఎస్



నవతెలంగాణ-మహబూబాబాద్

దళిత గిరిజన ఉద్యోగులను, సిబ్బందిని అవమానిస్తున్న డీఈఓ ను తొలగించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి డిమాండ్ చేశారు శుక్రవారం మహబూబాబాద్ లో ఏర్పాటు చేసిన కేవీపీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి వచ్చినప్పటి నుండి ప్రధాన ఉపాధ్యాయులతో. ఉపాధ్యాయునిలతో కార్యాలయ సిబ్బందితో వివాదాస్పదంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులలో ఎక్కడ జరగని తప్పులు మన జిల్లాలోనే జరగటానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనల పట్ల ఏమాత్రం అవగాహన లేని డీఈవో కనీస బీఈడీ అర్హత కూడా లేకపోవడం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఒక అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేస్తున్న అక్కడ డీఈవోగా పనికిరాదని తీసివేస్తే పైరవీలు చేసుకుని మన జిల్లాకు డీఈవోగా రావడం మన దురదష్టకరమన్నారు. ఎస్సీ మహిళా రోస్టర్‌ను పాటించకుండా పురుషులకు ఇవ్వడం, అది తప్పును సరి చేయాలని చెప్పిన రోస్టర్‌లో మహిళా పురుషులను చూడరని ఇదే కరెక్ట్ అని తన మొండిగా వ్యవహరించిన తీరన్నారు. తరువాత సంఘాలు రాష్ట్రస్థాయిలో వీరిపై కంప్లేట్ చేస్తే, చివరకు మహిళలకు పదోన్నతులు కల్పించడం ఈయన అవగాహన రాయిత్యానికి డీఈవోగా పనికిరాడు అనడానికి నిదర్శనమన్నారు. డీఈవోగా తప్పిదం వల్లనే మాకు 14 రోజులు ఆలస్యంగా ప్రమోషన్ వచ్చిందని ఆ 14 రోజుల సర్వీసును నోషనల్ గా కలపాలని జులై 31న మహిళా ఉపాధ్యాయులు డీఈఓ కి అభ్యర్ధన చేసుకుంటే ఇప్పటివరకు వీరి అభ్యర్థులను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కు పంపించకపోవడం, ఎస్సీ మహిళలను అవమానించడం చిన్నచూపు చూడడమేనన్నారు. ఈ సంఘటన మరవకముందే మిగిలిపోయిన పోస్టులకు తిరిగి పదోన్నతులు కల్పిస్తున్న సందర్భంలో పిఎస్ హెచ్‌ఎం పదోన్నతులలో బి.సౌభాగ్య అనే ఎస్సీ మహిళా ఉపాధ్యాయురాలు సీనియర్ అయినప్పటికీ ఆమెకు ప్రమోషన్ ఇవ్వకుండా వీరికంటే జూనియర్ కు ప్రమోషన్ ఇవ్వడం డబ్బులకు అమ్ముడు పోయాడని అవినీతికి పాల్పడ్డాడని అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయని వారన్నారు. నేను సీనియర్ నాకు ప్రమోషన్ కల్పించాలని సౌభాగ్య జులై 31న దరఖాస్తు పెట్టుకోవడం ఇప్పటివరకు పట్టించుకోవడంలేదన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలల పిల్లలను నృత్య ప్రదర్శనకు తీసుకువస్తే మీకు సమయం లేదని కంగారుగా వాధిస్తే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు చాలా కష్టపడి నేర్చుకున్నారని కొంత సమయం ఇవ్వండి అని పై అధికారులను సంప్రదించి పర్మిషన్ తీసుకుంటే తనను పై అధికారుల దగ్గరికి వెళ్తారా అని ఒక ఎస్సీ ఉపాధ్యాయుని నువ్వు ఎక్కువ చేస్తున్నావు అని బెదిరించడం డీఈవో బరితెగింపుకు నిదర్శనమని, దళిత గిరిజనుల, ఉపాధ్యాయులను అవమానించడం, బెదిరించడం కులవిక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు, లేనిఎడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మహేందర్, ఎల్లయ్య, వెంకట్రాములు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



మండలంలో ఎమ్మెల్యే కోరం సుడిగాలి పర్యటన

పలువురికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మండలంలోని చెరువు ముందు కొత్తగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ ఆరెం నాగేశ్వరరావు చనిపోగా వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని మృతుని బంధువులకు తెలియజేశారు. అనంతరం కొత్తపేట గ్రామంలో ఇటీవల మరణించిన ప్రభుత్వ టీచర్ రాజన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల మరణించిన కొత్త కొమురయ్య కుటుంబాన్ని, యాక్సిడెంట్‌లో గాయపడిన మారుతి సీతమ్మను, బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి చికిత్స పొందిన పసుపులేటి సాంబయ్యను, ఇటీవలే ప్రమాదశాత్తు ఇల్లు కాలిపోయిన కుటుంబం దారం సాంబ శివరావులను పరమర్శించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, కంబాల ముసలయ్య, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య ప్రవీణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మూర్తి, బొమ్మకంటి రాంబాబు, చల్లా సురేష్, శంకర్, రాసమళ్ల నాగేశ్వరావు, సోమేశ్, దానసరి భద్రయ్య, వెంకటపతి, పసుపులేటి సతీష్, బోడ సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం

నవతెలంగాణ-గార్ల:

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం పట్ల మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ మహిళల కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు డిమాండ్ చేశారు.ఉచితంగా బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళల పట్ల కేటిఆర్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో శుక్రవారం కేటీఆర్ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సులో ప్రయాణిస్తూ మహిళలు డ్యాన్స్ లు చేస్తున్నారని మహిళలను కించపరచే విధంగా మాట్లాడటం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలక బాబు, బి. సుందర్, జి.లెనిన్, కె.కుమార్ గౌడ్,బి.అశోక్,బి.రామ్ సింగ్, వీరాస్వామి, కె. శ్రీనివాస్, హరి, రావూజీ,పఠాన్,రాములు, వెంకన్న, బాబు, నాగరాజు, వెంకన్న కీమా తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:

మహిళల ఉచిత బస్సు ప్రయాణం పై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళలపై చేసిన అనుచిత వాఖ్యలను నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురెళ్ళి సతీష్, మహిళా అధ్యక్షురాలు ఒర్రె కవిత ఆధ్వర్యంలో మహిళలతో కలిసి కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, మలిశెట్టిశ్యామ్, గుజ్జునూరి బాబురావు, తమ్మడపల్లి కుమార్, చిన్నాలకట్టయ్య, కదిర జగన్, మామిడి జనార్ధన్, రావుల మల్లేశం,దేవులపల్లి వెంకన్న కొట్టం మహేందర్, గుగులోత్ స్వరూప,సూర్య, బండి వెంకన్న, నరేందర్, వెంకన్న సుధీర్, చరణ్, సందీప్, ప్రభాకర్, సంతోష్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
శనివారం ఆగస్టు 17, 2024 | www.navatelangana.com

మహిళలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-ములుగు

మహిళల అంటే కనీస గౌరవం లేని కేటీఆర్ రాష్ట్ర మహిళా సోదరీమణులకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తెలి పారు. కేటీఆర్ మహిళల పట్ల చేసిన వాక్యాలు నిం'సిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ము లుగు జాతీయ రహ దారిపై శుక్రవారం కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ కేటీ ఆర్‌కు అధికారం పోయినా అహం తగ్గలేదని విమర్శించారు.



సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అందిస్తే చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ఇష్ట మొచ్చినట్లు మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. వెంటనే కేటీఆర్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



ఘనంగా తీజ్ వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

గిరిజన సంస్కతి సాంప్రదాయాలకు ప్రతీకగా గిరిజనులు ప్రతీ యేటా తీజ్ వేడుకలు జరుపుకుంటారని ఇస్లావత్ తండా మాజీ సర్పంచ్ రమేష్ అన్నారు. మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరధిలోని మంగళబోడు తండా, మూడు తండా, ధరమ్ సొత్ తండా, భూక్య తండాలలో శుక్రవారం తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జై మేరమ్మ జై సేవాలాల్ అంటూ తీజ్ బట్టలతో సందడిగా ఊరేగింపు వేడుకలు జరుపుకున్నారు. గిరిజన సంస్కృతి మరచిపోకుండా ప్రతీ ఒక్కరూ ఆనందంగా జరుపుకున్నారని రమేష్ నాయక్ తెలిపారు. ఈ కార్ర్యమంలో ముఖ్య నాయకులు ఇస్లావత్ రామునాయక్, నెహ్రూ నాయక్, వెంకన్ననాయక్, మోతీలాల్ నాయక్, సేవ్య నాయక్, ప్రశాంత్, కౌశిక్, హస్లీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్, బీడీఎస్ అభ్యర్థులకు అన్యాయం చేయెుద్దు

జీవో 33ని ఉపసంహరించుకోవాలి

మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్

నవతెలంగాణ-ములుగు

ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాలకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం జూలై 19న జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలనీ టీఆర్ఎస్ నాయకులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎంబీబీఎస్, బీడీస్ ప్రవేశాలలో 9, 10వ తరగతులతో పాటు ఇంట ర్మీడియట్ స్థానికంగా చదివి ఉండాలని ఈ ఉత్తర్వులలో పేర్కొన్నారని, ఈ నిబంధనల ప్రకారం తెలంగాణ విద్యార్థులు నాన్ లోకల్ విద్యార్థులు అవుతున్నారని పేర్కొన్నారు. చాలామంది తెలంగాణ విద్యార్థులు ఇంటర్మీడియట్ వేరే రాష్ట్రాలలో చదివారని, వారంతా ఇక్కడే పుట్టి పెరిగిన 10వ తరగతి వరకు ఇక్కడే చదివిన ఈ 33 జీవో ప్రకారం స్థానికత వర్తించదన్నారు. ఇతర రాష్ట్రాల విద్యార్థులు ఈ నాలుగు సంవత్సరాలు తెలంగాణలో చదివితే ఇక్కడ పుట్టి పెరగకపోయినా స్థానికత వర్తిస్తుందని, ఈ నిబంధనల వల్ల స్థానిక తెలంగాణ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత తెలంగాణ గవర్నమెంట్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసి మొట్టికాయలు వేసి స్థానికతను పక్కనపెట్టి వెంటనే ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. కాబట్టి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ విధంగా దరఖాస్తులు స్వీకరించారో అలాగే దరఖాస్తులు స్వీకరించాలని డిమాండ్ చేశారు.



నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రంలో నేడు (శనివారం) ఉదయం 7 నుండి 9.30 గం.వరకు గ్రామంలో వీధి దీపాలు అమర్చుట, మరమ్మతులు చేయుట కొరకు సంబంధిత విద్యుత్ అధికారుల సహకారంతో ఎల్సీ తీసుకుని విధ్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ఈ అంతరాయానికి గ్రామ ప్రజలు సహక రించగలరని ఎంపీడీఓ శంకర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి సాల్లూరి రఘు తెలిపారు.

నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలు

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



నిబంధనలు పాటించని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకొంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాస్థాయి ప్రైవేట్ క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ ఆక్ట్, డెంగ్యూ కేసుల నివారణపై జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారదా హాజరై మాట్లాడారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్ క్లినిక్కులు, పాలి క్లినిక్ హాస్పిటల్స్ తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. అర్ఎంపీ, పీఎంపీ వైదులు పేరుకు ముందు డాక్టర్ అని రాసుకోకూడదని, వారు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. ఇంజెక్షన్లు, సెలైన్లు పెట్టరాదని, అల్లోపతీ వైద్యం చేయరాదని తెలిపారు. విదేశాలలో వైద్య విద్య అభ్యసించిన డాక్టర్లు తప్పనిసరిగా ఎఫ్ఎంజీఈ టెస్టులో ఉతీర్ణులై, తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. చాలామంది విదేశీ వైద్యులు ఎఫ్ఎం జీఈ పరీక్షా పాస్ కాకుండానే హాస్పిటల్స్‌లో పని చేస్తున్నారని మా దష్టికి వచ్చిందని, మా ప్రత్యేక బందాల తనిఖీల్లో వైద్యులు పాస్ కాకుండా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ లేకుండా పని చేస్తున్నట్లైతే ఆ హాస్పిటల్స్ యాజమాన్యంపై, వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఫీజుల వివరాలను తప్పనిసరిగా తెలుగు, ఇంగ్లీష్ భాషలో రిసెప్షన్‌లో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్ర త, సౌకర్యాలు అందించే విషయంలో ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, వైద్యుల రిజిస్ట్రేషన్ నంబర్లు, విద్యార్హతలు కూడా రిసెప్షన్ వద్ద ప్రదర్శించాలన్నారు. ప్రతి ఆసుపత్రి, నర్సింగ్ హోం నిర్ణయించుకున్న రేట్స్ (రాక్ రేట్లను) ప్రతి సంవత్సరం జూన్ నెల మొదటి వారంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో అందచేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ మాట్లాడుతూ ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ పిసిపిఎన్ డిటి ఆక్ట్‌లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారి పైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఎంజీఎం సూపరింటెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

నవతెలంగాణ-గోవిందరావుపేట

పసర పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావొద్దు అనే కార్యక్రమ ప్రచారంలో (నేడు) శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు.

శుక్రవారం మండల కేంద్రంలో మీడియాతో ఎస్ఐ మాట్లాడుతూ యువత తెలిసి తెలియక మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అందుకే వాళను చైతన్య పరిచేందుకు ఈ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మండలంలోని క్రీడాకారులు అందరూ తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చని, క్రీడాకారులకు భోజన సదుపాయం కూడా కల్పించనునట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 9 గంటల నుంచి నిర్వహించనున్నుట్టు పేర్కొన్నారు.

పిల్లల ఎదుగుదలను పక్కాగా పర్యవేక్షించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

అంగన్‌వాడీ సెంటర్లను ఉదయం 9గంటలకు ఓపెన్ చేయాలి

నవతెలంగాణ-ములుగు



జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదు గుదలను పక్కాగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీ క్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, పూర్వ విద్యా కేంద్రాల ఏర్పాటుకు అంగన్వాడీ టీచర్లకు అందించిన శిక్షణ మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని పిల్లల ఎదుగుదలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని, పిల్లల ఎదుగుదల పర్యవేక్షణలో అవసరమైతే సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలు, ఎదుగుదల లేని పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పౌష్టికాహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో సామ్ (బరువు తక్కువ) , స్టంట్ (ఎత్తు తక్కువ) పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలామతం ప్లస్ పోషకాహారం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని, అంగన్ వాడి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించిన కరదీపిక ,ప్రియదర్శిని ప్రకారం పిల్లలకు పాఠ్యాంశాల సిలబస్ బోధన జరగాలని అన్నారు. ప్రీ స్కూల్ నిర్వహణను సూపర్వైజర్లు నిరంతర తనిఖీలతో పర్య వేక్షించాలని, అంగన్వాడి టీచర్లకు అవసరమైన శిక్షణ, సలహాలు ఎప్పటికప్పుడు అందించాలని, పిల్లలకు వినూత్న పద్ధ తులలో పాఠ్యాంశాలు బోధించే అంశంలో అంగన్వాడీ టీచర్లచే అవసరమైన యాక్టివిటీస్ చేయించాలని కలెక్టర్ తెలి పారు. గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, గర్భిణులు రెగ్యులర్‌గా అంగన్వాడి కేంద్రానికి వచ్చి పౌష్టికాహారం తీసుకుంటున్నారా లేదా అనే అంశాన్ని సూపర్వైజర్ పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్న లత లెనినా, సిడిపిఓలు, సూపెర్వైసర్స్, పోషణ అభియాన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కన్నయ్య కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ కురుసం కన్నయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు.శుక్రవారం మండ లంలోని మొట్లగూడెం గ్రామంలో కన్నయ్య పెద్దకర్మకు వెంకటకృష్ణ హాజరై కన్నయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీగా కార్యకర్తగా నాయకుడిగా కన్నయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అనంతరం కన్నయ్య కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థిక సహాయంతో పాటు సన్న బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



పాపన్నగౌడ్ జయంతి గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-చెన్నారావుపేట

దళిత, బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి ఉత్సవం గోడ పత్రికను చెన్నారావుపేట మండల కేంద్రంలో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ నెల 18నుండి 25వరకు జిల్లా వ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్‌గౌడ్ జయంతి ఎస్సి, ఎస్టీ, మైనారి టీలను కలుపుకొని నివాళులు అర్పిం చాలన్నారు. 25న నర్సంపేట పట్టణంలోని పాపన్న సెంటర్‌లోని పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.ఈ సమావే శానికి డివిజన్‌లోని 6మండలాలకు చెందిన గీత కార్మికులు, గౌడ ఆఫిషల్స్, ప్రొపషనల్స్, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని పాపన్నగౌడ్ జయంతిని విజయ వంతం చేయాలని నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ది రాములు గౌడ్, కొండాపురం బాలరాజు గౌడ్, బాలగోని సురేష్ గౌడ్, ముత్యం నర్సింహులు గౌడ్, ఏవి బాలేషం గౌడ్, పశ్చిమడ్ల స్వామి గౌడ్, మంద రామారావు గౌడ్, కొండగొని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.